5.4.1996 శుక్రవారం 12 పేజీలు సంపుటి:68 సంచిక:14 విడిప్రతి రూ. 2.00 లు Phone: 27354 Regd. No. HNL 18

జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

మద్రాసులో నెల్లూరు భోజనం

నెల్లూరు రుచులతో కమ్మని రకరకాల ఆంధ్రా వంటకాలతో పసందైన వెజిటేరియన్ మరియు నాన్‌వెజిటేరియన్ భోజన హోటల్ ఒక సై ప్రతిరోజూ విందు భోజనమే

నిర్మల హోటల్ ఎ.సి.
వెజిటేరియన్ & నాన్ వెజిటేరియన్
146, బ్రాడ్వే, లోన్‌స్క్వేర్‌పార్క్, మద్రాసు- Ph: 560061

సాక్షాత్తూ పివికే గెలుస్తామన్న ఆత్మవిశ్వాసం లేదు!

అందరి గుండెల్లోనూ ఓటమి గుబులు!

లోక్‌సభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలనూ అభద్రతా భావం వెంటాడుతోంది. ఏ రాజకీయ పార్టీ కానీ, నామినేషన్ వేసిన ఏ నాయకుడు కానీ ఖచ్చితంగా గెలుస్తామన్న ధీమాను వ్యక్తం చేయలేక పోతున్నారు. దేశ వ్యాప్తంగా అటు వంటి పరిస్థితి వున్నా ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లో మరీ ఎక్కువగా వుంది. కాంగ్రెస్ పార్టీలో వెన్నుపోట్లు, ఆ పార్టీ అటు పోట్లను సూచిస్తుండగా రెండు ముక్కలైన తెలుగు దేశం ఓట్ల చీలిక వాటి అధి నాయకుల్ని కలచి వేస్తోంది. క్రమ శిక్షణకు మారు పేరుగా చెప్పుకుంటున్న బిజెపి, సిపిఎం పార్టీలలో కూడా కంట్లో నలకల్లాగా అక్కడక్కడ కలతలు బాధిస్తున్నాయి. గతంలో మాదిరిగా కాంగ్రెస్ పార్టీ, తెలుగు దేశం కాని మిత్ర పక్షాలు సై అంటే సై అంటూ ముఖా ముఖిగా తలపడే పరిస్థితులు లేకుండా బహుముఖ పోటీలు అనివార్యం కావటంతో లోక్‌సభ ఎన్నికల్లో ఊహించని రీతిలో ఆసక్తి కరమైన పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నామినేషన్ల పర్వం పూర్తయింది. అభ్యర్థులంతా ఎవరి నియోజక వర్గాలకు వారు వెళ్లి ప్రచార పర్వంలో నిండా మునిగి వున్నారు. ఆయా పార్టీలు ఎంపిక చేసిన అభ్యర్థుల బలా బలాల్ని, కుల మర్యాదల్ని విశ్లేషించి చూస్తే 'గెలుపే' ప్రధానమన్న ధోరణి వ్యక్త మవుతోంది.

ఎన్టీఆర్ సానుభూతి పవనం లక్ష్మిపార్వతి పరం!

స్త్రీ జాతికి అవమానం జరిగి పోతున్నదని గొంతెత్తి ఘోషిస్తున్న శ్రీమతి లక్ష్మిపార్వతి సైతం స్త్రీల ప్రాతినిధ్యాన్ని పూర్తిగా పక్కకు పెట్టి 'గెలుపు గుర్రాల్ని' రంగంలోకి దింపటం ఎవరికి ఆశ్చర్యం కలిగించ లేదు. ''తిండి కలిగితే కండ కలదోయ్. కండకల వాడే మనిషోయ్'' అన్నట్లు - డబ్బు కలిగితె టిక్కెట్టు కలదోయ్. టిక్కెట్టు కలవాడే పార్టీ కార్యకర్తోయ్'' అన్న నీతి మాలిన సూత్రానికి అన్ని పార్టీలూ కట్టు బడ్డాయి.

ఎన్టీ రామారావు నిజమైన కార్యకర్తల్ని విస్మరిస్తున్నందు వల్లనే తిరుగుబాటు చేయాల్సి వచ్చిందని ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, ఆయన బావ మరిది హరికృష్ణ గొంతు చించుకొని అరచి మూడు నెలలు కూడా ముగియ కుండానే నిన్నటి దాకా కాంగ్రెస్ పార్టీలో వున్న శ్రీ మేకపాటి రాజమోహన రెడ్డి, ఆనంద గజపతి రాజులను రాత్రికి రాత్రే పార్టీలో చేర్చుకొని తెల్లారే సరికి పార్టీ అభ్యర్థులుగా రంగంలోకి దింపారు. ఇటువంటి అయారామ్ గయారామ్‌లకు టిక్కెట్లు ఇచ్చే ముందు చంద్రబాబుకు నిజమైన పార్టీ కార్యకర్తలు గుర్తుకు రాకపోవడం విచిత్రమే. అయితే ఏ ఎండకు ఆ గొడుగు పట్టడం రాజకీయ నాయకుడి జన్మహక్కు అన్నట్లు ఎప్పటి కెయ్యది ప్రస్తుతమో అప్పటికా నిర్ణయాలు తీసుకోవడం చంద్రబాబుకూ తప్పలేదు. దీని కంతటికీ ప్రధాన

కొరవ 10 పేజీలో

★ డయాబిటిస్ క్లినిక్, పొగతోట, నెల్లూరు. ★ DIABETES CLINIC, POGATHOTA, NELLORE. ★ డయాబిటిస్ క్లినిక్, పొగతోట, నెల్లూరు.

డయాబిటిస్ క్లినిక్

16/162, పొగతోట, నెల్లూరు.

Clinic Ph:26892.

Resi. Ph:28579.

పదేళ్ళ పండగ

Anti Co-op Sugar Factory

మధ్యలో 'యుగోస్లేవియా' వెళ్ళి డయాబిటిస్‌పై మరింత స్పెషలైజేషన్ చేసి ఆ దేశం నుండి అదనపు 'డిగ్రీ' పొంది మరియు జర్మని, ఆస్ట్రియా, జపాన్ వెళ్ళి రావడానికి పట్టిన సమయం మినహా ఇస్తే, నేటితో చెక్కెర వ్యాధి నిపుణులుగా ప్రాక్టీసు ప్రారంభించిన నా "క్లినిక్"కి దశ సంవత్సరాలు నిండాయి. ఈ దశ వర్షాలూ, నా ఆసుపత్రి 'మహర్దశ'కు కారకులైన హితులందరికీ నేటి దశ వార్షికోత్సవ పండుగ సందర్భాన వారికి "శుక్రమహర్దశ" ప్రాప్తి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. మరిన్ని దశకాలు నా ఈ "వ్యతిరేక సహకార చెక్కెర కర్మాగారానికి, మీ హార్దాతిరేఖ సహకారం" ఇలాగే కొనసాగిస్తారని ఆశిస్తున్నాం...

వసతులు

* 4010 మాడ్యులాబ్. కంప్యూటర్‌లో అన్నిరకముల రక్త పరీక్షలు.
* డాప్లర్ - పరికరముతో రక్త ప్రసార పరీక్ష.
* I.F.T. - నొప్పులకు ప్రత్యేక చికిత్స. * E.C.G.
* ఇన్‌పేషంట్లకు విశాలమైన గదులు * క్యాంటీన్
* డా॥ యం. విజయకుమార్, మద్రాసు, గుండెవ్యాధి నిపుణుల తో ప్రతి రెండవ ఆదివారం సంప్రదింపులు.

డా. యస్.సత్యనారాయణమూర్తి
B.Sc., M.B.B.S., D.Diab.(Yugoslavia)
SPECIALIST IN DIABETES



సదా మీ సేవలో, మా హాస్పిటల్ పురోభివృద్ధికి సహకరిస్తున్న మా సిబ్బంది.

1. పి. ఈశ్వరరావు 2. మల్లికార్జునయ్య A. 3. R. షిలశ్యామ్ 4. సయ్యద్ రఫీ 5. ప్రేమపీటర్స్ 6. వై. విజయకుమార్ 7. S. హనుమంతరావు 8. సరసజరఘు 9. టి. గ్లోరి 10. B.అమ్మలు 11.T. సైని 12. ఎస్. పీజ 13. G. విజయలక్ష్మి 14. U. శ్రీరాములు మరియు ఇతర సిబ్బంది

★ DIABETES CLINIC, POGATHOTA, NELLORE. ★ డయాబిటిస్ క్లినిక్, పొగతోట, నెల్లూరు.

జనార్ధనరెడ్డి మాటే వేద వాక్యైంది!

బాపట్ల ఇవ్వని కొరతను ఈ రెండు స్థానాలలో తీర్చాడు ప్రధాని పి.వి.!

నెల్లూరు, తిరుపతి పార్లమెంటరీ స్థానాలలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి మరోకసారి అభ్యర్థుల మ్యాజిక్ చేశారు. చివరి క్షణం వరకు నిర్లిప్తంగా వున్నట్లు కన్పించి. ఎవరెవరి పేర్లో జనం వూహించు కొంటుండినా తనకు నిమిత్తం లేనట్లు వూరకుండి. ఆఖరి క్షణంలో అల్లా వుద్దీన్ అద్భుత దీపం నుంచి వెలికి తీసినట్లుగా ఎప్పుడూ వినని, కనని అభ్యర్థులను ప్రకటింప జేయడం జనార్ధన రెడ్డి గారికి ఆనవాయితీ. 1978 నుంచి ప్రతి ఎన్నికలోనూ ఇది జిల్లా వాసులకు కాబట్టి, అదో రకం నిర్లిప్తతతో వుండినారు. పెంచలయ్యకు అసక్తత, చింతా మోహన్‌కు నిరాదరణ ఎదురు కావడంతో ఛాన్స్ తగిలింది.

* * *

నెల్లూరు స్థానంలో బలీయమైన ముక్కోణపు పోటీ పరిస్థితులు నెలకొన్నాయి ఇప్పుడు. అభ్యర్థులు ముగ్గురూ గట్టి వారే. కాంగ్రెస్ - పునబాక లక్ష్మి విద్యావంతు రాలు ఎం.ఎ. ఎల్ఎల్‌బి చదివారామె, మంచి కుటుంబం. ఆమె తండ్రి శ్రీ. వెంకటేశ్వర వ్యాప్తి, మహిళలకు కుట్టు శిక్షణ వంటి సాంఘిక కార్యక్రమాలలో చాలా చురుకుగా పాల్గొంటున్నారు. 'స్నేహాలయ' అనే సేవా సంస్థలోనూ ఆమెకు సాన్నిహిత్యం వుంది. అనాథాశ్రమాలు నిర్వహించడం, వైద్య శిబిరాలు నడపడం వంటివి దీని కార్య కలాపాలు. ఆమె వయస్సు 38 సంవత్సరాలు. 1958 అక్టోబరు 6 తేది ఆమె పుట్టిన తేది.

సిపిఎం అభ్యర్థి శ్రీ టి.వి. భానురాజు బిఎ పట్టభద్రుడు. ఆయన స్వస్థలం - బాపట్ల; కానీ విద్యార్థి దశ ... విద్యార్థి నాయకుడిగా వుండి, హఠాత్తుగా రాజకీయాల్లోకి దూకాడు; అప్పుడాయన ప్రసన్నకు రెండు లక్షల లంచం ముట్ట చెప్పి టిక్కెట్ తెచ్చు కున్నాడని వదంతులు వచ్చాయి. దర్యాప్తు కొన్న వరదైనా, ప్రసన్న పట్ల విధేయత వీడలేదు. ఇప్పుడూ ఎమ్మెల్యే టిక్కెట్‌కు పది లక్షలకు బేరం కుదుర్చు కున్నాడని నెల్లూరు తెలుగు నాయకు డొకరు విలేఖరికి చెప్పారు. అయితే ఆ మొత్తం సకాలంలో చేతికివ్వక పోయేసరికి ప్రసన్న ఫిఫారం ఇవ్వకుండా ఉడకాడించారట. దానితో, గూడూరు టౌన్‌లో ఒకే రోజు 3 వందల కొళాయి కనెక్షన్‌లు అనధికారికంగా మంజూరు చేసి, ఆ కలెక్షన్‌తో తన సెలక్షన్ బిజినెస్ సెటిల్‌మెంట్ చేశారని వినికిడి. రిజర్వుడు స్థానాలలోనూ కాసుల పంట

... దన్నించుకొని ఒకే ఒక ఏడాదిలో ఇంత పెద్ద ప్రమోషన్ కొట్టేశారు. ఛైర్మన్ ఎన్నికే ఆయనకు పెద్ద అదృష్టం.



నెల్లూరు స్థానానికి కలెక్టర్ సాంబశివరావుకు నామినేషన్ ... కాంగ్రెస్ అభ్యర్థి పునబాక లక్ష్మి



గద్దం లక్ష్మీనారాయణ

పండించ గల్గుతున్న ప్రసన్న నిజంగా తెలివి అనమున తైలం పిండే గల నేర్పరి సుమండి!

అభ్యర్థిని శ్రీమతి లక్ష్మికి అదే పెద్ద అదృష్టం. ఆమెతో నిమిత్తం లేకుండా, ఎవరి పాటికి వారు జెండాలు, మైకులు సర్దు కొంటుండడంతో, వర్ధించిన విస్తరి వలె వుందామె ప్రచారం పరిస్థితి. నెల్లూరులో ఆనం వివేకానంద రెడ్డి, సర్వేపల్లిలో సివి శేషారెడ్డి, రాపూరులో



టి.వి. భానురాజు


ఆనం రామ నారాయణ రెడ్డి, అల్లూరులో విష్ణు వర్ధన రెడ్డి, కోవూరులో దేవ కుమార్ రెడ్డి, గూడూరులో వేమారెడ్డి వెంకట కృష్ణారెడ్డి, ఎల్లసిరి గోపాల రెడ్డి, నల్లపరెడ్డి జగన్మోహన రెడ్డి ప్రభృతులు ప్రచార బాధ్యతలు స్వీకరించారు. దీనికి ఆనం సంజీవ రెడ్డి గారి పెద్దరికపు పర్యవేక్షణ వుండనే వుంది.

ముగ్గురు అభ్యర్థులూ గట్టివారే- ప్రచారంలో మాత్రం కాంగ్రెస్ మెరుగు!

అనుభవమే. ఎన్ని ఆటు పోట్లకు గురైనా ఢిల్లీ రాజ వీధులలో తన మాటె శాసనంగా చలామణీ చేసుకో గల్గుతున్నారాయన. ఇప్పుడూ అదే జరిగింది. నెల్లూరుకు శ్రీమతి పనబాక లక్ష్మి, తిరుపతికి శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం కాంగ్రెస్ అభ్యర్థు లైనారు. ఇద్దరూ రాజకీయాలకు అపరిచితులే! ఓడిపోయిన ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఇవ్వరాదని అధిష్టాన వర్గం పెట్టిన నియమంతో ఇటు వేటా ప్రకాశ రావు, అటు పనల పెంచలయ్య లిద్దరూ పరిశీలనకు అనర్హులు కావడంతో కొత్త వారికి అవకాశం లభించింది.

బాపట్ల నియోజక వర్గంలో తన స్వంత అభ్యర్థిత్వం సాధ్యం కాలేదన్న కొరతతో వుండిన జనార్ధన రెడ్డిని సంతృప్తి పరచడానికి ఆయన చెప్పిన పేర్లకు టిక్కు కొట్టేసింది - ఢిల్లీ నాయకత్వం. డిసిసి, పిసిసిలే కాదు, ఆఖరకు సెంట్రల్ స్క్రీనింగ్ కమిటీ వద్ద కూడా లక్ష్మి పేరు లేదు; ఆమె అదృష్టం - ఢిల్లీ నుంచి ఫోన్ రాగానే ఆమె పేరు జనార్ధన రెడ్డి నుంచి విన్పడడం! కాంగ్రెస్ అభ్యర్థిత్వాల కోసం జనార్ధన రెడ్డి గారి చుట్టూ చాలా మందే ప్రదక్షిణాలు చేశారు. కానీ అదృష్టం ఆమెను వరించింది.

తిరుపతి సుబ్రహ్మణ్యం చాలా లక్కీ! చివరి వరకు ఆయనకు ఆశ లేదు; ... భంగాలకు అలవాటు పడిన వారు రావు నెల్లూరులో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పని చేసి రిటైరైనారు. ఆయన ఉద్యోగ బదలీల ననుసరించి - కావలి ఎబిఎం హైస్కూలులో పదవ తరగతి, అక్కడే ఇంటర్మీడియట్, భీమవరంలో బిఎ, విశాఖ ఆంధ్ర విశ్వ విద్యాలయంలో



పునబాక లక్ష్మి

ఎం.ఎ. పట్టా స్వీకరించారు. 1983లో ఎంఎ పూర్తి చేశారామె. కోట మండలం వెంకన్న పాలెంకు చెందిన శ్రీ పి. కృష్ణయ్యను పెళ్లాడారు. కృష్ణయ్య ఐఆర్ఎస్ విద్యావంతుడు; రైల్వేలో ఛీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్‌గా చాలా పెద్ద వుద్యోగంలో వున్నారు.

లక్ష్మికి రాజకీయాలు కొత్త కాని, జన సంబంధాలు పాతవే. దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంఘం కార్యదర్శిగా ఆమె వయోజన విద్యా

సిపిఎం పార్టీకి ఫుల్‌టైం వర్కర్, మంచి కళాకారుడు. కమ్యూనిజం ఉద్యమమే ఆయన వూపిరి. నిద్రలోను, మెలుకువలోనూ కమ్యూనిజం పలవరింతే; వ్యక్తిగా భానురాజు అత్యంత విశిష్టత కల్గిన వాడు. నిప్పు వంటి నిజాయితీకి ఉదాహరణ చెప్పాలంటే-భానురాజు పేరు పలుకవచ్చు. కమ్యూనిజాన్ని అడ్డం పెట్టుకొని ఈ జిల్లాలో ఎందరో ఘనులు ఆస్తులు సంపాదించి స్థిర పడ్డారు. కానీ భానురాజు ఆ ఉద్యమం కోసం తన యవ్వనాన్ని, కుటుంబ సౌఖ్యాన్ని త్యాగం చేశారు. కమ్యూనిస్టుగా భానురాజు అంటె సరిపడని వారు చాలా మంది వుంటారు కాని, ఒక స్నేహితునిగా, వ్యక్తిగా ఆయన్ను అభిమానించని వారు ఏ రాజకీయ పార్టీలోనూ లేరు. ఎన్నేళ్లు గడిచినా ఆ పాత సైకిల్ తొక్కు కుంటూ, ఆ పూరి గుడిసెలో కాపురం వుంటూ పార్టీ ఆఫీసుకు వచ్చే పేదలలో తానూ ఒకడిగా కలిసి పోయి; పార్టీయే ప్రాణంగా గడిపే వ్యక్తి ఆయన. 1977 నుంచి పలుమార్లు ఎన్నికల్లో పోటీ చేశాడు భానురాజు. కానీ ఎప్పుడూ గెలుపు లభించ లేదు.

ఎన్టీఆర్ తెలుగు దేశం అభ్యర్థి సునీల్ కుమార్ - గూడూరు మునిసిపల్ ఛైర్మన్. గత ఏడాదే ఎన్నికైనాడు. చాలా చిన్న వయస్సు. నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి శుశ్రూష చేసి, విధేయు

బిజెపి తరఫున శ్రీ గద్దం లక్ష్మి నారాయణ రంగంలో వున్నారు. అందరిలోకీ చదువు తక్కువ - కేవలం ఇంటర్ పాసైనాడు. ఇందుకూరు పేట మండలం పున్నూరు వాసి. 39 సంవత్సరాల వయస్సు. సిపిఎం పట్ల భానురాజుకు వలెనే, లక్ష్మి నారాయణకు ఆర్ఎస్ఎస్ పట్ల అంకిత భావం వుంది. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిలో వున్నాడిప్పుడు. పోయిన సారి పోటీ చేసి ఓడిపోయారు.

* * *

నలుగురు అభ్యర్థులలో బిజెపిది కేవలం నామకార్థ పోటీ; డిపాజిట్ రావడమూ సందేహమని ఇప్పుడే తేల్చి చెప్పేయవచ్చు. తతిమా ముగ్గురి మధ్య మాత్రం హోరాహోరీ సమరం తప్పేట్లు లేదు. వూహలకు ఇది సమయం కాదు. ఇంకొక వారం, పది రోజులు గడవనిదే పరిస్థితి అర్థం కాదు.

ప్రచారానికి సంబం ధించి మాత్రం కాంగ్రెస్ పరిస్థితి మెరుగు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఓటమి పరాభవంతో కాంగ్రెస్ వాదులు కసెక్కిపోయి వున్నారు. ఈ ఎన్నికలలో ఎంత కష్టపడి అయినా సరే - తమ ప్రాబల్యం నిరూపించు కోవాలన్న తాపత్రయం అందరిలోనూ వుంది.

ఎన్టీఆర్ తెలుగు దేశం సునీల్ పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం. ప్రచారానికి స్టార్టింగ్ ట్రబుల్‌తో సతమత మౌతున్నాడాయన. ఒక్క గూడూరులో తప్ప రెడీమేడ్ ప్రచార యంత్రాంగం మరెక్కడా లేదు. కోవూరులో ప్రసన్న ఎమ్మెల్యే అయినప్పటికీ, గత ఏడాదిలో



వి. సునీల్‌కుమార్

నేసిన సవాలక్ష తప్పటడుగుల వల్ల చాలా గ్రామాలలో ఆయనకు సంబంధం పోయింది. రాపూరులో అంకయ్య గౌడ్, నెల్లూరులో వైటి నాయుడులు వున్నారు కాని, మొత్తం నియోజక వర్గంలో ప్రచార పర్వం నిర్వహించ గల సమర్థత వారికి లేదు. వైటి నాయుడుకి అంత ఆర్థిక స్తోమతా లేదు. అల్లూరు, సర్వేపల్లి, ఆత్మకూరులలో ఎన్టీఆర్ తెలుగు దేశం శూన్యం. ఈ మూడు నియోజక వర్గాలలో పిలవడానికి మనిషి లేరు వారికి; జెండా ఎవరి చేత కట్టించాలో ఆలోచించు కొనేసరికే, పుణ్య కాలం గడిచి పోయినా ఆశ్చర్యం లేదు.

సిపిఎం భానురాజుకు ప్రచారం పెద్ద సమస్య కాదు. ఏడు అసెంబ్లీ

(7వ పేజీలో)

ఓటర్ల గందరగోళం

పార్లమెంట్ ఎన్నికలకు నామి నేషన్ల పర్వం ముగిసింది. అన్ని రాజకీయ పార్టీలూ అభ్యర్థుల ఎంపిక, సీట్ల సర్దుబాటు యజ్ఞాన్ని ఎట్నో ముగించి, ప్రచారాస్త్రాలు సంధి స్తున్నాయి. మైకుల హోరు, ఉపన్యాసాల జోరు, వాగ్దానాల తీరులతో ఓటర్ల చెవి తుప్పు వదిలి పోతుందింక రానున్న నెల్లాళ్లలో! అయితే స్పష్టమైన రాజకీయ అవగాహనతో, ప్రభుత్వాన్ని ఏర్పర్చ గలమన్న సంపూర్ణ విశ్వాసంతో, ఏ రాజకీయ పార్టీ కూడా ప్రజల ముందుకు రాలేక పోవడం ఈ ఎన్నికల విశేషం. కాంగ్రెస్, బిజెపిలకు ప్రత్యామ్నాయంగా ఆచరణ సాధ్యమైన తృతీయ ఫ్రంట్ రూప కల్పనలో నాయకులు విఫల మైనారు. జనతా దళ్, కమ్యూనిస్టులు, బిఎస్‌పి, డిఎంకె, తెలుగు దేశం వంటి ప్రాంతీయ పార్టీలూ తమలో తమకు ఐక్యత సాధించ లేక పోయాయి. తమంతటు తాముగా కేంద్ర ప్రభుత్వాన్ని నెల కొల్పగల మెజారిటీ పొందేందుకు కాంగ్రెస్, బిజెపిలు రెండింటికీ ఆత్మ విశ్వాసం లేదు. ఈ రాష్ట్రంలో ఒక పార్టీ, ఆ రాష్ట్రంలో ఒక పార్టీ గెలుపొంది రానున్న పార్లమెంట్ పంచకూళ్ల కషాయంగా తయారయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి.

ఓటరు పరిస్థితి మరీ గజిబిజిగా వుంది. ఎవరికి ఓటు వేయాలో తెల్చుకోలేని విచిత్ర మానసిక స్థితిలో, గందర గోళంలో పడి పోతున్నారు ఓటరు. ఏ పార్టీ పట్ల కూడా నేటి భారతీయ ఓటరుకు విశ్వాసం లేదు; అభిమానం లేదు; ఆరాధన లేదు. దేశమంతటి ప్రజానీకాన్ని చైతన్య వంతం చేసి ఆకట్టు కోగల జాతీయ స్థాయి నాయకుడు ఒక్కరూ - ఏ ఒక్క పార్టీలోనూ కన్పడడం లేదు. ఎటు తిరిగి చూసినా, ఏ పార్టీ పరిస్థితి గమనించినా, ఏ నాయకుడి గత చరిత్ర అవలోకించినా అవినీతి, ఆశ్రిత పక్షపాతం, అసమర్థత, అనైక్యత, అప్రజాస్వామిక నడవడికలనే పంచ పాతకాలతో కుళ్లిపోయి, కంపు కొడుతున్నారు. హవాలామలినపు దుర్గంధం ఓటరు ముక్కు పుటాలను బ్రద్దలు చేస్తున్నది.

ఎవరికి ఓటు వేయాలి ఇప్పుడు? సమర్థత, సుస్థిర ప్రభుత్వ నినాదంతో ఆకర్షింప జూస్తున్న కాంగ్రెస్‌కు వేద్దామా అంటే - ఐదేళ్లు పరిపాలించారనే ఒకే ఒక అర్హత తప్ప ఇంకేమి వుంది ఆ పార్టీలో? సగం మంది మంత్రులు పలు రకాల లంచ గొండి తనపు నిందలతో పదవుల నుంచి తీసివేయ బడ్డారు; కొందరు మంత్రులు దేశ ద్రోహాలతో చేతులు కల్పితే, మరి కొందరు నర హంతకులుగా న్యాయ స్థానాల శిక్షలకు గురౌతున్నారు. టాడా కేసులో కేంద్ర మంత్రులను అరెస్ట్ చేసిన మహా ఘనత వహించిన దౌర్భాగ్య చరిత్ర కాంగ్రెస్‌ది!

బిజెపిని చూద్దామా అంటే - మతతత్వం, కుల తత్వం తప్ప మరొక లక్ష్యం లేదు వారికి; ప్రతి పక్షంలో వుండీ హవాలా నిధులు భోంచేసిన ఘనులు వారు. వారికి ఓటేస్తే జరగ బోయేది మతం పేరుతో అరాచకం తప్ప మరేదీ కాదు. జనతా దళాది పార్టీలను చూస్తే - తమలో తాము తన్నుక ఛావడానికే వారికి తీరిక లేదు; మిగిలిన కాస్త సమయాన్ని, ఇచ్చిన కొద్ది అధికారాన్ని వాడుకొని పచ్చ గడ్డి పేరుతో వందల కోట్లు తిని, అరగించుకో గల్గిన మహానేతలు, గూండా నాయకులు మిగులు తున్నారక్కడ. కమ్యూనిస్టులు దేశ రాజకీయాల నుంచి అదృశ్యమై పోతున్నారు; ప్రజాస్వామ్య సముద్రంలో కమ్యూనిజం ద్వీపం వలె వుండిన పశ్చిమ బెంగాల్ కూడా అవినీతి, అసమర్థతల వరదకు మునిగి పోబోతున్నది.

డిఎంకె, ఎఐఎడిఎంకె, తెలుగు దేశం వంటి పార్టీల దుర్గతి మరీ హీనంగా వుంది. వారికి అధికారం అప్ప చెప్తే కోతికి కొబ్బరి కాయ ఇచ్చిన చందమౌ తున్నది. రాష్ట్రాలను అశాంతి మయం చేసి, జనాకర్షక విధానాలతో దివాలా తీయించి, దేశ సమగ్రతకే చేటు తెస్తున్నారు వారు.

ఈ పరిస్థితులలో ఎవరికి ఓటు వేయాలన్నది ఓటరుకు పెద్ద చిక్కు ప్రశ్న. ఏ రాయైతేనేమి పళ్లూడ గొట్టు కొట్టు కోవడాని కన్పట్టుంది పరిస్థితి. ఎటూ తేల్చుకోలేక అయోమయంలో పడి పోతున్నారు ఓటర్లు. వారి మానసిక పరిస్థితి గజిబిజిగా, గందర గోళంగా తయారౌతుంది. ఇటువంటి పరిస్థితిలో రానున్న పార్లమెంట్ ఏ తీరున ఏర్పడ నున్నదో తల్చుకొంటే భయమే స్తున్నది. దేశంలో అస్థిరత, అరాచకం తాండవించ బోతున్నాయా అన్న ఆందోళన కల్గుతూంది! భారతీయ ఓటరు ఎంతో విజ్ఞతతో, సంయమనంతో, సదవ గాహనతో ఆలోచించి మరీ ఓటు వేయ వలసిన సంధి సమయం ఇది. ఆ మాత్రం విజ్ఞత భారతీయ ఓటరుకు వుందని ఇప్పటికొన్ని సార్లో రుజువైంది; ఇప్పుడూ ఓటరులో ఆ పరిణతి ప్రదర్శిత మౌతుందని ఆశిద్దాం!

జమీన్‌రైతు

3.4.1946

సం: 0-1-6 పేజీలు:8

జిన్నా భారతీయుడు కాడట

నేను భారతీయుడను గాను. మహమ్మ దీయులు హిందువుల మధ్య విశిష్టమైన భేదము లుండటమే గాక, విరోధ భావము గూడ వుంది. మేము కలిసి వుండటానికి సుతరాము అంగీక రించము అని జనాబ్ జిన్నా న్యూస్ క్రానికల్ పత్రిక విదేశ శాఖా సంపాదకుడు నార్మన్ క్లిఫ్‌తో ఢిల్లీలో అన్నారట.

భళిరా ... నీ మహిమ!

చిత్రగుప్తుని పంచాంగం

పంచాంగ శ్రవణ ఫలం

కాంగ్రెస్ పాలన భీషుగా జరగడం,
కాంమేడ్పు నేర్మాయడం
జిన్నాసాహెబు మొండిపట్టు విడడం,
విల్కాల్ లీగులోగల్గడం
క్రిప్సాదిత్రయ భాషణల్ గెలవడం,
క్విట్ ఇండియా చూడడం
పంచాంగ శ్రవణంబునం గల్గెడుం
బ్రాప్తంబు లిట్లుండెరుస్

వత్సర నాయకులు

ఈ సంవత్సరం రాజా బుధుడు అంటే - కోమటోళ్ళ బ్యాయన్నమాట. నెల్లూరు మునిసి పాలిటీలో రాత్రి 8 గంటలకే లైట్లార్పి వేసినట్లు అన్ని వ్యవహారాల్లోను కోమటి పెత్తన లాటమే వుంటుంది.

శనిగారు మంత్రి; వర్షానికి, పంటకే గాక బ్రిటిష్ మంత్రిత్రయ రాయబారంలో జిన్నా సాహెబు అడ్డంకులు, కాంగ్రెస్ మంత్రుల విపాలనలో కామ్రేడుల అడ్డంకులు కల్పించి కూర్చుంటాడు. అంతట వదల్తే ధన్యాత్ములమే! మద్రాసు మంత్రాంగ నిర్మాణంలో గూడ చిక్కులే తెచ్చి పెట్టేట్టు కనిపిస్తుంది. విశాల దృక్పధంతో జూస్తే పట్టాభి ప్రధాన మంత్రిగా, ప్రకాశం రెవిన్యూ మంత్రిగా, యేర్పడే యెడల రెండు ప్రధాన పోర్టు ఫోలియోలు ఆంధ్రుల చేతనే చిక్కవచ్చు. దానితో ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ సమస్య, జమీన్‌రైతు పరిష్కార సమస్య, యివి రెండూ తీరే అవకాశం వుంది. అట్లా గాకుండా పట్టాభిని త్రోసి రాజంటే, ప్రధాన మంత్రిత్వం ప్రకాశానికే లభ్య పడితే, రెవిన్యూ మంత్రిత్వం అరవల చేతికి పోతుందేమో? అప్పుడు జమీన్‌రైతులు, కర్షకులు, పండ్లికి లించ వలసి వస్తుంది. కావున కిమపి కర్తవ్యం అనేదే ప్రశ్న? ఈ మంత్రిత్వంలో శని మంత్రిత్వం గూడా కావలసినన్ని చిక్కులు తెచ్చి పెట్టేట్టు కనిపిస్తుంది. సరే! యిక వర్షాభావం, క్షామడంబరం, ప్రజా పీడనం, యుద్ధ భయం గూడా శని మంత్రిత్వాన మనకు లభించే బహుమానాలు.

సేనాధిపతి శని
సైన్యేన క్రమశిక్షణ కొంత తక్కువ
వరవిన వంటేన అతికొద్దిపాటి
రష్యేచ దృష్ట్యేన ఒక కొంత చెడుపు
జిన్నా విభేదేన శిథిలంబ మైత్రి
సస్యాధిపతి కుజుడు
వరషము కొద్ది గొప్ప

కొరవరిప పేజీలో

50 ఏళ్ళ క్రితం ఈ వారం

ఎమ్మీపిలై వీరు చేసిందేమిటి?

మన రాష్ట్రం నుంచి ఐదేళ్ల కొకసారి 42 మంది ప్రతినిధులను ఎంపిక చేసి పార్లమెంటుకు పంపు తున్నాం. వీరిలో ఎంత మంది క్రమం తప్పకుండా సభకు హాజరై ప్రజా సమస్య లపై పెదవి విప్పి మాట్లాడుతున్నారు? కొందరు మంత్రు లయ్యారు; వారు రాష్ట్రానికి ఒరగబెట్టిందేమిటో అర్థం కాదు. గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోలు బంకులు, కాంట్రాక్టులు బినామీ పేర్లతో మస్తుగా పొందు తున్నారు. ఒక్కొక్క పార్లమెంటు సభ్యుడికి అల వెన్సులు జీత భత్యాలు, ఇతర సౌకర్యాల రూపంలో సంవత్సరానికి లక్షలాది రూపాయలు అందు తున్నాయి. మరి ఇంత ప్రజాధనం తీసుకొనే ఈ పెద్ద మనుషులు ప్రజలకు జవాబు దారి వహించ నవసరం లేదా?

నెల్లూరు -వి. సుబ్బారావు

విజ్ఞతతో ఓటెయ్యాలి

స్వాతంత్ర్యం వచ్చాక 11వ పార్లమెంటు ఎన్నికలకు ప్రతి నిధులను పంపే సమయం ఓటర్ల ముందు కొచ్చేసింది. దేశాన్ని ఇంత వరకు పరిపాలించిన నాయకులు తమకు అనుకూలంగా స్థితిగతులను మార్చేసారు. ఈసారి ఓటర్లకు ఇది నిజంగా పరీక్షా సమయం. నచ్చిన పార్టీ, అభ్యర్థి లభించడం కష్టంగా వుంది. నిజాయితీ గల నాయకులను పరిశీలించి గుణ గణాలు తెలుసు కొని ఓటేయడం పరీక్ష. స్వార్థం, కుల, మత సంకుచితత్వం, అవినీతి స్వభావంతో నిండి పోయిన నాయకులు ప్రజలకు మేలు చేస్తారన్న నమ్మకం లేదు. ఆస్తులను పెంచు కొంటూ రాష్ట్రాలను, దేశాన్ని కొల్లగొట్టే స్వార్థ పరులకు తగిన బుద్ధి చెప్పి, విజ్ఞతతో ఓటేసి ప్రజాస్వామ్యాన్ని పది కాలాల పాటు పదిలంగా కాపాడాలి. అటువంటి శక్తి భారతీయ ఓటర్లలో వుందనే నా నమ్మకం.

గూడూరు -ఆవుల కొండయ్య

జనవాణి

ప్రైవేట్ బస్సుల స్థానే ఆర్టీసిని ప్రవేశ పెట్టండి

నెల్లూరు టౌన్‌లో సగటున నెలకు ఒకరిని టౌన్ బస్సులు బలి తీసు కొంటున్నాయి. బస్సులకు టైమింగ్ కేటాయించామని స్పీడ్ కట్టేసామని ఆర్టీవో చెబుతున్నా ప్రమాదాలు జరుగు తూనే వున్నాయి. ట్రాఫిక్ పోలీసులకు ముట్టే మామూళ్ల విషయం తెలియని ఎస్పీ, టౌన్ బస్సుల యాజమాన్యాలను డైవర్లను నిలదీసినా ప్రయోజనం లేకుండా పోతూంది. మినీ బైపాసు రోడ్డును నెలలు దశాబ్ద కాలంగా వేస్తూనే వున్నారు. ప్రమాదాలు తగ్గి ప్రజలు సుఖ శాంతులతో వుండాలంటే ప్రైవేట్ టౌన్ బస్సులన్నీ రద్దు చేసి వాటి స్థానే ఆర్టీసి బస్సులు ఏర్పాటు చేయడమే ఈ సమస్యకు పరిష్కారం.

నెల్లూరు -పి. రామచంద్రయ్య

బిజెపి ధోరణి మారదా?

మళ్లీ 'హిందుత్వ' నినాదంతో తమ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ముందుకు వస్తుందని [illegible] ప్రకటించారు. అదేమిటో గాని ఆ పార్టీకి మందిరం, మతం తప్ప మరో సమస్య దేశంలో కనపడడం లేదు. ఎన్నో సమస్యలతో దేశం సతమతమై పోతుంటే అవన్నీ బిజెపి మానిఫెస్టోలో చోటు చేసుకోలేదు. అవతార పురుషుల చిత్ర పటాలు, రథ యాత్రలతో ఎన్నాళ్లు బిజెపి మనుగడ సాగిస్తుందో అర్థం కావడం లేదు.

నెల్లూరు -పి. కల్యాణి

కొరవ 10 పేజీలో

పనిమనిషి కావలెను

నెల్లూరుకు దగ్గర పల్లెటూరులో ఒక రైతు ఇంట్లో ఇంటి పని, వంట పని చేయుటకు ఆడ మనిషి కావలెను. బయట వ్యవసాయం చేయలేక, బ్రతికి చెడిన కుటుంబం నుండి వచ్చిన వారికి ప్రాధాన్యం.

బాక్స్ నం. 518
జమీన్‌రైతు, నెల్లూరు - 4.




దర్గామిట్ట రాజరాజేశ్వరి దేవాలయానికి అనుబంధంగా నిర్మించిన కళ్యాణ మండప సుందర దృశ్యం; శంకరాచార్యుల నుంచి సత్కారమందుకొంటున్న దేవస్థానం చైర్మన్ కె.వి. రాఘవరెడ్డి, ప్రక్కన మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానందరెడ్డి.

వారి ముఖాల్లో అనిర్వచనీయ ఆధ్యాత్మికత!

మార్చి 20 - ధాత నామ సంవత్సర ఉగాది పర్వ దినం ఉదయం; తూర్పు రేకలు పైల వదులు తున్నాయి. పలుచ బడిన చలివేళ, వేసవి అడుగిడు తున్న తొలి వేళ తెరలు తెరలుగా వీస్తున్న చల్లని గాలి. శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారి దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ శ్రీ కె.వి. రాఘవ రెడ్డి, నెల్లూరు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డి, మరి కొంత మంది భక్త జనం శ్రీశ్రీశ్రీ జగద్గురువులు శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ జయేంద్ర సరస్వతి శంకరా చార్య మహాస్వామి వారిని, శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరా చార్య స్వామి వారిని మంగళ వాయిద్యాలతో ఎసి స్టేడియం వద్ద ఘనంగా స్వాగతించారు.

భూమి మీద నడుస్తున్న దేవుళ్ళు వారు. సువిశాలమైన భక్తి సామ్రాజ్యానికి మకుటం లేని మహా రాజులు వారు.

ఇద్దరు స్వాముల వార్ల ముఖ కవళికల్లో ఆధ్యాత్మికత అనే అనిర్వచనీయమైన లక్షణం స్పష్టంగా గోచరిస్తు వుంది.

దేవస్థానం వారి చేత మార్చి 20 ఉగాది పర్వ దినం నుంచి మార్చి 28 శ్రీ రామ నవమి వరకు "శ్రీ కంచి

శంకరాచార్యుల దివ్యసాక్షాత్కారం!

కామకోటి వసంత నవరాత్ర మహోత్సవములు జరిపించేందుకు స్వాముల వారలు వేం చేశారు.

వసంత నవరాత్ర మహోత్స వాలకు ప్రత్యేక ప్రాముఖ్యత వుంది. ప్రథమంగా పీఠం పూజలు వసంత రుతువులో ప్రారంభ మయ్యాయి కాబట్టి దీనికి వసంత నవరాత్ర మహోత్సం అని పేరు వచ్చింది. ఈ మహోత్సవాలు ప్రతి సంవత్సరం తమిళ నాడులోని కంచిలో జరిగేవి. ఈ పర్యాయం ఆంధ్ర రాష్ట్రంలో జరిపించాలని, అందుకు అనువుగా నెల్లూరు దర్గామిట్టలో వెలసి వున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారి దేవస్థానాన్ని శ్రీ కంచి కామకోటి పీఠాధి పతులు ఎన్నిక చేశారు. వసంత నవరాత్రోత్సవం జరగటం ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. అందుకు నెల్లూరు గర్వించాలి.

ఈ మహోత్సవాల సందర్భంగా స్వాముల వారలు 20వ తేదీ ఉదయం దేవస్థానంలో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారి పీఠాన్ని ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి 28 వ తేది వరకు రోజూ త్రిసంధ్యలలో పూజలు జరిపారు. దేశంలో వున్న ఐదు లింగాలలో ఒక లింగం కంచిలో వుంది. ఆ యోగ లింగాన్ని స్వాముల వారలు అమ్మవారి దేవస్థానంలో ప్రతిష్ఠించారు.

ప్రతి రోజూ ఉదయం శ్రీ చంద్రమౌళి వారి పూజలు, శ్రీ చండీ హోమము, శ్రీ విద్యాహోమము, శ్రీ ఋక్ సహిత హోమము, సాయంకాలం సామూహిక పారాయణములు, శ్రీ షట్ శత పారాయణము, శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణము, శ్రీ లలితా సహస్ర నామ పారాయణము జరిపారు.

28 వ తేది స్వాముల వార్లు అమ్మ వారికి కుంభాభిషేక కలశాన్ని స్థాపించారు. గర్భ గుడిలోకి ప్రవేశించి అమ్మ వారి కళలను స్వాముల వార్లు తాము స్వీకరించి కలశంలో వుంచారు. కళలు స్వీకరించిన తర్వాత అమ్మ వారిని ఎవ్వరూ దర్శించ కుండా గుడి తలుపులు మూసి వేశారు. 29 వ తేది ఉదయం 9 గంటలకు క్రిక్కిరిసిన భక్త జనం సాక్షిగా మహా కుంభాభిషేకం జరిపారు. కలశంలోని జలం భక్త జనం

8వ పేజీలో

నామినేషన్ ఆర్భాటంలో కాంగ్రెస్ మేడ కలకలమే జాస్తి!

పార్లమెంటు ఎన్నికల్లో పోటీ పడుతున్న ప్రధాన రాజకీయ పక్షాలు కాంగ్రెస్, సిపిఎం, ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీలు నామినేషన్ల చివరి రోజైన 3 తేది హడావుడిగా నామినేషన్లు దాఖలు చేసాయి. అన్ని పార్టీల వారూ మధ్యాహ్నం 12 గంటల లోపే నామినేషన్లు దాఖలు చేయాలని నిశ్చయించు కోవడంతో కలెక్టరేట్‌లో సందడి నెలకొన్నది. బుధ వారం రోజే 22 మంది అభ్యర్థులు 37 నామినేషన్లు దాఖలు చేయడంతో పాపం కలెక్టర్ గారికి భోం చేసే సమయమే దొరక లేదు. నామినేషన్ల తంతు ముగిసే సరికి నెల్లూరు పార్లమెంటు స్థానానికి 33 మంది అభ్యర్థులు 53 నామినేషన్లు సమర్పించు కొన్నారు. నామినేషన్లు దాఖలు చేసే సమయంలో హంగు ఆర్భాటాల ప్రదర్శనలలో సిపిఎం పార్టీ ముందు నిలువగా, బిజెపి తరువాత స్థానంలో కాంగ్రెస్, ఎన్టీఆర్ వర్గం [illegible] వెనుక బడినట్లనిపించాయి. పార్టీ [illegible] సమీకరించడంలో సిపిఎం, బిజెపి పార్టీలు కృత కృత్యు లయ్యాయి.

10.30 ప్రాంతంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి పనబాక లక్ష్మి, నేదురుమల్లి పద్మనాభ రెడ్డి, సివి శేషారెడ్డి, దేవ కుమార్ రెడ్డి, పందిళ్లపల్లి అరుణమ్మ, బి.వి. లక్ష్మి వెంట రాగా ఇందిరా భవన్ నుంచి ప్రదర్శన బయలు దేరింది. కెవిఆర్ సెంటర్‌లో సిపిఎం కార్యకర్తలు ఎదురు రావడంతో కాంగ్రెస్

తెలుగుదేశానికి జనమే లేరు- కాంగ్రెస్‌లో ప్రత్యేకత లేదు!

ప్రదర్శనను పోలీసులు దారి మళ్లించారు. వి.ఆర్.సి. సెంటర్ నుంచి అప్పటికే బయలు దేరిన ఎన్టీఆర్ వర్గం తెలుగు దేశం ప్రదర్శన జనం లేక వెలవెల బోయింది. అభ్యర్థి సునీల్ కుమార్‌ను కార్యకర్తలు క్రింద కాలు పెట్ట నీయక భుజాల పై మోసుకొచ్చి కలెక్టరేట్ వద్ద దించారు. ఎన్టీఆర్ చిత్ర పటంతో కొందరు కార్యకర్తలు కలెక్టరేట్ ఛాంబర్‌లోకి ప్రవేశించగా వారిని [illegible] బయటకు పంపించి వేశారు. సునీల్ కుమార్ నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా, నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, అంకయ్య గౌడ్, ఎం.వి. నారాయణ, మధుసూదన్ ఆయన పేరును ప్రతిపాదించి బలపరిచారు. ఎన్టీఆర్ వర్గం నామినేషన్ దాఖలు చేసి [illegible] మునికే కాంగ్రెస్ పార్టీ నాయకులు కలెక్టర్‌ఛాంబర్‌లోనికి చేరుకున్నారు. నిన్నటి వరకు తిట్లు కొంటుండిన రావుల అంకయ్య గౌడ్ - సంజీవ రెడ్డి ఛాంబర్‌లో చెట్టా పట్టాలేసు కొని తిరగడం పలువుర్ని ఆకర్షించింది. నేదురుమల్లి పద్మనాభ రెడ్డి గారు డిపాజిట్టు రొక్కం చెల్లించారు. సంజీవ రెడ్డి, రామ నారాయణ రెడ్డి, కె.వి. సుబ్బారెడ్డి ప్రతిపాదకులుగా సంతకాలు చేసారు.

కాంగ్రెస్ పార్టీ వార్లు ఛాంబర్ నుంచి బయటకు వెళ్లక ముందే తెలుగు దేశం ఎమ్మెల్యేలు, మార్క్సిస్టు కార్యకర్తలు అక్కడకు దూసుకు వచ్చారు. విలబడి వుండిన సిపిఎం [illegible] సభ్యుడు జక్కా వెంకయ్యకు ఆనం రామ నారాయణ రెడ్డి లేచి సీటిచ్చారు. మంత్రులు రమేష్ రెడ్డి, దుర్గా ప్రసాద్, ఎమ్మెల్యేలు ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి, తేగా నారసింహ రెడ్డి, డాక్టర్ నాగభూషణమ్మ, సిపిఎం నాయకులు జక్కా వెంకయ్య నారు కృష్ణయ్య, చొట్టేటి రమణా రెడ్డి అభ్యర్థికి తోడుగా వచ్చారు. టి.పి. భాను

రాజా నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జక్కా వెంకయ్య, నారు కృష్ణయ్య, వేదాచలం భాస్కరాజు పేరును ప్రతిపాదించారు.

29 తేది బిజెపి అభ్యర్థి గద్దం లక్ష్మి నారాయణ భారీ సంఖ్యలో కార్యకర్తలు వెంట రాగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం కలెక్టరేట్‌లోని అన్ని సెక్షన్ల వుద్యోగులను కలసి తమకు ఓటివ్వమని తన ప్రచారం ప్రారంభించా రాయన.

నెల్లూరు సంగతులు

సైకిలెక్కిన రమేష్ రెడ్డి

మార్కెటింగ్ మంత్రి రమేష్ రెడ్డి 29 తేది కాసేపు టౌన్‌లో బి.ఎస్.ఎ. ఎస్.ఎల్.ఆర్. సైకిలను జాలీగా తొక్కారు. తెలుగు దేశం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన సైకిల్ ర్యాలీ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు కూడలి నుండి ప్రారంభ మయ్యింది. కనక మహల్, ఎసి సెంటర్, వి.ఆర్.సి, పెద్ద బజారు, చిన్న బజారు, సంత పేట, ఆత్మకూరు బస్టాండ్, స్టోన్ హౌస్‌పేట గుండా తడికల బజారు వరకు సాగింది. మంత్రి ఎండ దెబ్బకు అలసి, సొలసి బ్రేకులేసి సైకిల్ దిగేశారు. మంత్రి గారి అనుచరులు వైవి రామిరెడ్డి, వేమిరెడ్డి ఆనంద రెడ్డి, వెలూరు దశరథ రామయ్య, కోదండ రామయ్యలకు కూడా ఎండలో సైకిల్ తొక్కే శిక్ష పడింది.

ఛైర్మన్లు కన్పడలేదా?

కార్యకర్తలు, పార్టీ కోసం పని చేస్తున్న నాయకుల అభిప్రాయాలను విస్మరించి పార్లమెంటు ఎన్నికలకు అభ్యర్థులను ఎంపిక చేశారని రాష్ట్ర మునిసిపల్ ఛైర్మన్ల సంఘ అధ్యక్షుడు ఆనం వివేకానంద రెడ్డి ఆరోపించారు. 3 తేది మునిసిపల్ ఛైర్మన్ ఛాంబర్‌లో మాట్లాడుతూ రాష్ట్రంలో 41 మంది కాంగ్రెస్ మునిసిపల్ ఛైర్మన్లు వున్నా మాట వరుసకు అభ్యర్థులను ఎంపికలో వారిని సంప్రదించ లేదన్నారు. ఏక పక్షంగా ఫ్యూడలిజంతో అభ్యర్థుల ఎంపిక చేసిన పోకడ పార్టీకి మంచిది కాదంటూ; ఈ విషయంలో ఇందిరా గాంధీ కుటుంబాన్ని కూడా విస్మరించడం తగదన్నా రాయన. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన వారికి టిక్కెట్లు ఇవ్వ మన్నారు. మరి సిట్టింగ్ ఎమ్పీలకు తిరిగి సీట్లిచ్చారు; మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సిట్టింగ్ ఎమ్పీలు ఎంత మంది పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించారో చెప్పాలని నిలదీశారాయన. సాక్షాత్తూ ప్రధాని పోటీ చేసే నంద్యాల నియోజక వర్గంలో ఒక్క అసెంబ్లీ సీటు కూడా కాంగ్రెసు గెలుచు కోలేదన్నారు. తమ నాయకుడు జనార్థన రెడ్డి చెబితే తప్ప ఈసారి పార్టీ ప్రచారానికి దిగనని వివేకా చెబుతూ, నెల్లూరు అభ్యర్థి ఎంపిక పై కినుక

నెల్లూరులో షైనీ విల్సన్

పేరు గాంచిన పరుగుల రాణి షైనీ విల్సన్ నెల్లూరు సెంట్రల్ స్కూల్ వార్షికోత్సవంలో పాల్గొనేందుకు 31 తేది ప్రత్యేకంగా నెల్లూరు వచ్చారు. ఈ సందర్భంగా [illegible] కరస్పాండెంట్

8వ పేజీలో



నెల్లూరు లయన్స్ క్లబ్ నిర్వహించిన ఉచిత కంటి చికిత్సా శిబిర ప్రారంభోత్సవం - ఆనం వివేకానందరెడ్డి, క్లబ్ అధ్యక్షుడు వి. పాండురంగం, కార్యదర్శి ఐ.ఉదయభాస్కర రావు, క్యాంప్ ఛైర్మన్ పి. అంజనేయులు.

జిల్లా వార్తలు

గూడూరు రైళ్లలో చందనం చెక్కల స్మగ్లింగ్!

గూడూరు రైల్వే పార్శిల్ ఆఫీసు నుండి భారీగా గంధపు చెక్కలు దొంగ రవాణా అవుతున్నాయి. నిమ్మకాయల ఏజంట్ల పేరుతో పార్శిల్ ఆఫీసులో తిష్ఠ వేసిన కొందరు వ్యక్తులు ఈ వ్యాపారాన్ని గుట్టుగా కొన సాగిస్తున్నారు. రాపూరు వెంకటగిరిలకు సంబంధించిన ఎర్ర చందనం స్మగ్లర్లు ఈ నిమ్మకాయల ఏజెంట్లతో ప్రత్యేక ఒప్పందాలు కుదుర్చుకొని హాయిగా తమ దొంగ వ్యాపారం చేసు కొంటున్నారు. లంచాలు మరిగిన పార్శిల్ ఆఫీసు అధికారులు ఇక్కడ నుండి ఏ వస్తువులు ఎగుమతి అవుతున్నాయో పరిశీలించడమే మానేశారు. దీనితో స్మగ్లర్లు నిమ్మకాయల లోడులంటూ బస్తాలలో కుక్కిన గంధపు చెక్కలను గౌహతి, ముంబాయి నగరాలకు చేర వేస్తున్నారు. గతంలో గూడూరు పార్శిల్ ఆఫీసు నుంచి హెడుల చర్మాలను బస్తాలలో కట్టి ఎగుమతి చేసేవారు. ఒకసారి బస్తా కుట్లు పూడడంతో ఈ విషయం గుట్టు రట్టయింది. దర్జాగా ఈ దొంగ వ్యాపారం సాగి పోవాల్సిందేనా? ఈ విషయాన్ని పట్టించు కొనే అధికారి లేరా?

మాగుంట పార్వతమ్మ పూజలు

ఒంగోలు పార్లమెంటు నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట పార్వతమ్మ 1 తేది కావలిలోని అన్ని మతాల ప్రార్థనా లయాల్లో పూజలు నిర్వహించారు. కావలి వెంగళ రావు నగర్ శివాలయంలో తొలుత రెండు గంటల పాటు పూజలు చేశారు. అటు పిమ్మట ఉదయగిరి రోడ్డులోని చర్చికి వెళ్లి అక్కడ పాస్టర్ ఆశీర్వాదం తీసు కొన్నారామె. జెండా చెట్టు వద్ద వున్న దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసారు. టౌనులోని పొట్టి శ్రీరాములు, రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేశారు. టౌనులో కొద్ది దూరం పాద యాత్ర చేసారు. పర్యటనలో ఆమె వెంట కావలి ఎమ్మెల్యే కలికి యానాది రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ గ్రంధి

పోలీసులు కళ్ళు తెరవాలి!

యానాది శెట్టి, చిన్నారెడ్డి పెంచల రెడ్డి, మాగినేని, ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు వుండినారు. పార్వతమ్మ కావలిలో వున్నంత సేపూ బాణా సంచా మోతలతో టౌన్ దద్దరిల్లి పోయింది.

బిజెపి విజయం సాధిస్తుంది!

భారతీయ జనతా పార్టీ పట్ల వాడ వాడలా ప్రజలు మొగ్గు చూపు తున్నారని, పార్టీ [illegible] కొరకు 10 పేజీలో

కూర్చోను కుర్చీలు లేవు- 16లక్షల మిగులు బడ్జెటా?

స్వపక్ష ప్రతిపక్ష సభ్యుల గొడవలు విమర్శల మధ్య ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఎట్టకేలకు కావలి మునిసిపల్ సభ్యుల ఆమోదం పొందింది. 30 తేది అత్యవసరంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో అధికారులు 2,98 లక్షల 96 వేలు జమలు గాను, 2,83,35 వేలు ఖర్చులుగా 15,61,600 మిగులుతో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. కాకి లెక్కలతో కూడిన బడ్జెట్‌తో ప్రయోజనం లేదని తెలుగు దేశం, బిజెపి సభ్యులు విమర్శలు చేయగా, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ చంద్రమోహన్ రెడ్డి వీరికి జత కలిసి వాకౌట్ చేసారు. వైస్ ఛైర్మన్ గ్రంధి యానాది శెట్టి మాట్లాడుతూ ఒక్క ఆస్తి పన్ను ఖాతాలోనే 16 లక్షలు ఎక్కువగా చూపారని, మొత్తం ఆదాయం 2 కోట్లకు మించదని, ఈ పరిస్థితిలో లోటు వుండాల్సి వుండగా మిగులు బడ్జెట్ చూపించడం దారుణ మన్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్ బాల్సీ మాట్లాడుతూ గత ఏడాది 18.96 లక్షలు మిగులు చూపించగా, కౌన్సిల్ ప్రారంభ సమావేశంలోనే మునిసిపల్ హాలులో కొత్త కుర్చీలు ఏర్పాటు చేయమని కోరామని, సంవత్సరం పూర్తయినా బాడుగ కుర్చీలు తెచ్చి సమావేశంలో వేస్తున్నారని, ఈ దుస్థితి మిగులు బడ్జెట్‌ను సూచిస్తుందా అని ఎద్దేవా చేసారు.

పట్టణ పారిశుద్ధ్యం పై ప్రతి యేటా 30 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు చెప్తున్నారని, కాని పట్టణంలో కనీస

కావలి మునిసిపల్ కాకుల లెక్కలపై కౌన్సిలర్ల ధ్వజం

[illegible] ఆమోదించింది. రామ్మూర్తి పేట, కచ్చేరి మిట్ట, వెంగళ రావు నగర్ ప్రాంతాల్లోని బోర్లలో మురికి నీరు వస్తుందన్నందున వెంటనే వాటిని ఫ్లషింగ్ చేయాలని పలువురు సభ్యులు కోరారు. సమావేశానికి ఛైర్ పర్సన్ చలంచర్ల దేవసేన అధ్యక్షత వహించారు. కమీషనర్ ఎస్. రామచంద్ర రావు ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

ఈతకని వెళ్తే ప్రాణాలు పోయాయి

అనంత సాగరం మండలం చిలకల మర్రి గ్రామంలో సోమశిల ప్రాజెక్ట్ ఉత్తర కాల్వలో ఈత కొట్టను వెళ్లిన ఇద్దరు బాలికలు ప్రాణాలు పోగొట్టు కున్నారు. పి. మల్లీశ్వరి (12), పి. కొండమ్మ (8) లకు అప్పుడప్పుడు కాల్వలో మునిగే అలవాటుంది. మల్లీశ్వరికి ఈత రావడం వల్ల కాలువలో దిగి ఈదసాగిందట. కొండమ్మకు ఈత రాని కారణంగా గట్టున రాళ్ళు పట్టుకొని నేర్చుకొనే ప్రయత్నం చేస్తుండిందట. అకస్మాత్తుగా ఆ రాయి ఊడి పోవడంతో కొండమ్మ కాల్వ మధ్యకు కొట్టుకెళ్లి కేకలు వేయ నారంభించింది. తన మిత్రురాలిని రక్షించాలని మల్లీశ్వరి ప్రయత్నించింది. ఆ సమయంలో భయంతో కొండమ్మ, మల్లీశ్వరి మెడ పట్టు కోవడంతో ఒడ్డు చేరలేక ఇద్దరూ మునిగి పోయి ప్రాణాలు విడిచారు. ఆడుతూ పాడుతూ తిరుగుతూ కన్న బిడ్డలు శవాలై తిరిగి రావడంతో ఆ తల్లి దండ్రుల బాధ వర్ణింప శక్యంగా వుంది.

నాయుడుపాళెంలో వినాయకుల గుడి

కొడవలూరు మండలం నాయుడు పాళెం గ్రామం ఎరుకుల కాలనీలో విఘ్నేశ్వర ఆలయానికి శంకు స్థాపన జరిగింది. నెల్లూరు టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పందిళ్లపల్లి అరుణమ్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. డిసిసి జిల్లా కార్యదర్శి చేవూరు దేవకుమార్ రెడ్డి, యువ కాంగ్రెస్ నాయకుడు సునీల్ కుమార్ రెడ్డి, దేవకి ప్రగతి మహిళా మండలి అధ్యక్షురాలు బల్లారి నాగమణి, ఎం. జయమ్మ, బి. నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అలఘునాధస్వామి మరియు ఆంజనేయస్వామి వారి దేవస్థానం
నిడిముసలి - నెల్లూరు జిల్లా
Ref: M 2/30156/91-3 Dt. 19.3.93

భూములు బహిరంగ వేలం

నెల్లూరు జిల్లా, ఇందుకూరు పేట మండలం, నిడిముసలి గ్రామం మా దేవస్థానంనకు సంబంధించిన ఈ దిగువ కనుపరచిన భూములు 20.4.96 తేది ఉదయం 9 గంటలకు దేవస్థానం వద్ద నెల్లూరు అసిస్టెంట్ కమీషనర్ వారి సమక్షమున బహిరంగ వేలము వేయబడును. వేలంలో పాల్గొన దలచిన వారు ఎకరాకు రూ. 10,000/- లు దరావత్తును వేలం వేయు వారి వద్ద అదే రోజు చెల్లించి పాటలో పాల్గొన వలయును.

	సర్వే నం.	విస్తీర్ణం యి.సెం.
నిడిముసలి	246/A	1-01
	246/B	1-02
	147	1-22

మిగతా వివరములు మా వద్ద తెలుసుకోవచ్చును.

- గణేశం కృష్ణారెడ్డి, ఛైర్మన్

కందుకూరు సబార్డినేట్ జడ్జి కోర్టులో

E.P. No. 18/87 in O.S. 35/79

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఒంగోలు -డిక్రీహోల్డరు/వాది

Vs

కూనం నారాయణ రెడ్డి వగైరాలు -జడ్జిమెంటు డెటార్సు/ప్రతివాదులు

పై నంబరు వ్యవహారము DHr బాకీ రాబట్టు కొనుటకు 1వ JDR తాలూకు క్రింది షెడ్యూలు భూములు వేలం వేయమని కోరి యున్నందున పై కోర్టు వారు సదరు ఆస్తులను 18-4-96 వ తేదిన పగలు 10.30 గంటలకు బహిరంగముగా వేలం వేయుదురు. గాన పాడుకొన దలచిన వారు పై కోర్టుకు హాజరై పాటలో పాల్గొని పాడుకొన వచ్చును.

షెడ్యూలు భూములు

ప్రకాశం జిల్లా, కందుకూరు తాలూకా, పొన్నలూరు మండలం, ముప్పాళ్ళ గ్రామంలో 1వ JDRకు హక్కు అనుభవం గల మెట్ట భూముల వివరం:

1వ అయిటం: పట్టా నెం. 79, సర్వే నెంబరు 205, పూర్తి విస్తీర్ణం ఎ. 7-22 సెంట్లలో Ac. 0-78 సెంట్ల భూమికి హద్దులు: తూర్పు: కూనం వెంకటేశ్వర్లు భూమి; దక్షిణం: మామిడాల విశ్వనాధయ్య భూమి; పడమర: ముప్పాళ్ల రోడ్డు; ఉత్తరం: కూరపాటి రాఘవరెడ్డి వగైరా భూములు.

DHr క్రయం రూ. 1000.00 అమీనా క్రయం రూ. 5,460.00

2వ అయిటం: డిటో గ్రామంలో పట్టా నెం. 179 & 181 సర్వే నెంబరు 217 యినాం భూమి పూర్తి విస్తీర్ణం ఎ. 8.17 సెంట్లలో ఎ1-56 సెంట్లు గల భూమికి హద్దులు: తూర్పు: మామిడాల విశ్వనాథయ్య భూమి మరియు అప్పునపోయిన శేషయ్య భూమి; దక్షిణం మరియు పడమర: గుండాల చెంచయ్య భూమి; ఉత్తరం: అప్పునపోయిన రమణయ్య భూమి;

DHr క్రయం రూ. 1500.00 అమీనా క్రయం రూ. 10,920.00

3 వ అయిటం: డిటో గ్రామంలో పట్టా నెం. 140 సర్వే నెంబరు 12 పూర్తి విస్తీర్ణం ఎ6-72 సెంట్లలో ఎ3-36 సెంట్ల భూమికి హద్దులు. తూర్పు: మద్దసాని వెంకట సుబ్బయ్య భూమి; దక్షిణం: పింజల మాదేవమ్మ భూమి; పడమర: రోడ్డు; ఉత్తరం: గట్టుపల్లి మంగయ్య మరియు శ్రీరాములు వగైరా భూములు.

DHr క్రయం రూ. 1,000.00 అమీనా క్రయం రూ. 16,800.00

జి.వి. కృష్ణారావు
DHr తరఫు అడ్వకేటు
కందుకూరు, ప్రకాశం జిల్లా

నెల్లూరు [illegible]
విమర్శకుడు

ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు 10 తేది ఎన్నికల ప్రచారం కోసం జిల్లాకు వస్తున్నారు. ఆ రోజు సాయంత్రం కోవూరులో బహిరంగ సభ - నెల్లూరు టౌన్‌లో టాపులేని జీపు మీద నిలబడి జనానికి చేతులెత్తి దండం పెడ్తారు; రాత్రికి గూడూరులో బహిరంగ సభ.

సమయం చాలినంత లేక పోవడం, ఎన్నికల వ్యయం పెరిగి పోతుందనే భయంతోనే ఆయన నెల్లూరులో బహిరంగ సభ పెట్టను కొన్నట్టున్నారు.

చిన్నజియ్యర్‌స్వామి

శ్రీ త్రిదండి రామానుజ చిన్న జియ్యర్ స్వామి 2 తేది నెల్లూరు వచ్చారు; ఆ రాత్రి విఆర్ హై స్కూలు మైదానంలో ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. 3 తేది కోవూరులోని కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామ విగ్రహం ప్రతిష్టించారు.

జనార్ధనరెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, మాజీ ముఖ్య మంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి రేపు (6తేది) ఉదయం మద్రాసు మీదుగా సూళ్లూరు పేట వస్తున్నారు. అక్కడ, కాళహస్తి, తిరుపతిలలో కార్యకర్తల సమావేశాల్లో పాల్గొంటారు. రాత్రికి వాకాడు మకాం. 7 తేది ఉదయం నెల్లూరు వచ్చి, నెల్లూరు పార్లమెంటు స్థానం కాంగ్రెస్ అభ్యర్థిని ప్రచార కార్యక్రమ ఏర్పాట్లు సమీక్షిస్తారు; 8 తేది వెంకటగిరిలో ఎన్నికల పురమాయింపు; 9 తేది మళ్లీ నెల్లూరు. తదుపరి కార్యక్రమ మింకా ఖరారు కాలేదు.

హరికృష్ణ

తెలుగు యువత నాయకుడు శ్రీ నందమూరి హరికృష్ణ తన తండ్రి వదలి వెళ్లిన చైతన్య రథంలో 6 తేది గూడూరుకు రానున్నారు. గూడూరు, నెల్లూరు, కోవూరు, కావలి తదితర చోట్లంతా రథం ఎక్కి మాట్లాడుతారు.

జిల్లా జడ్జి బదిలీ

జిల్లా జడ్జి శ్రీ ఎల్. అప్పారావు గారిని బదిలీ చేశారు; ఆయనకు ఇంకా కొత్త పోస్టింగ్ ఇవ్వలేదు. అప్పారావు గారు నెల్లూరు వచ్చి ఏడాదిన్నర కూడా కాలేదు. ఇంతలోనే ఆయన్ను బదలీ చెయ్యడం విశేషం. ఆ మధ్య ఆయన పై కొన్ని ఆరోపణలు, అభియోగాలు వచ్చాయి. న్యాయ వాదులలోని ఒక వర్గం ఆందోళన జరిపింది. హైకోర్టు న్యాయమూర్తి వాటి పై విచారణ కూడా జరిపారు. ఈ బదలీకి, ఆ విచారణకు ఏదైనా సంబంధం వుందేమో తెలియదు.

కొత్త జడ్జిగా హైదరాబాదు చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ ఎస్. చంద్రా రావు నియమితు లైనారు.

పద్మశ్రీ వివాహం జరిగింది జమ్మూలోనా?

ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీమతి కుడుముల పద్మశ్రీకి టిక్కెట్ నిరాకరింప బడడానికి ప్రధాన కారణం ఆమె మతాంతర వివాహం చేసు కోవడమేనని ఢిల్లీ వార్త. పాపమామె వ్యక్తిగత జీవిత సౌఖ్యం - రాజకీయ భవితకు సంకెళ్లు వేసేసింది. అప్పటికీ పద్మశ్రీ గారు చాలా ముందు జాగ్రత్తపడి నట్టున్నారు. వివాహ సమయంలో ఆమె వరుడుతో కలిసి జమ్ము వెళ్లి, అక్కడ ముస్లింగా మతాంతి కరణ చేసుకొని, అక్కడి ఖాజీ దగ్గరే షాదీ నామా, ప్రమాణం చేసి వచ్చారట. తిరిగి హైదరాబాదులో హిందూ సాంప్రదాయం ప్రకారం తాళి కట్టించు కున్నారట. తాళి భర్త ముస్లిం కావడం, ఆయనకు అది వరకే వివాహమై వుండడంతో సాంకేతికంగా ఏ కోణం నుంచి చూసినా ఆమె పోటీకి అనర్హు లైనారు. తాలి జాబితాలో ఢిల్లీ పెద్దలు ఆమె పేరు ప్రకటించి వున్నదికి, ఆ తర్వాత ఈ వివరాలు తెలుసుకొని, తప్పు సవరించు కున్నారు.

దురదృష్ట వంతురాలు. పాపం!

బాలకొండయ్య బిజెపి స్నేహం

నెల్లూరు పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ టికెట్ కోసం విశ్వ ప్రయత్నం చేసి, ఆశా భంగం పొందిన మాజీ పోలీసధికారి శ్రీ బాలకొండయ్య బిజెపి అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేశారు. నామినేషన్ కూడా వేశారాయన. అయితే ముందుగానే తమ అభ్యర్థిని ప్రకటించిన బిజెపి, మార్పుకు సమ్మతించ లేదు. అక్కడా నిరాశే ఎదురైంది.

టిక్కెటుకు దరఖాస్తు చేసి చేయగానే తమను కౌగలించుకొని తీరుతారని భావించడం, అది జరగనప్పుడు నిరాశపడి క్షణంలోనే పార్టీలు మార్చ చూడడం " స్థవంతులు చెయదగిన పనేనా? ...సుదీర్ఘ కాలం ప్రభుత్వోద్యోగం, రిటైర్మెంట్ దశలో ప్రభుత్వ పదవీ యోగం రావాలని ఆశించడం తొందరపాటు. రంగయ్య నాయుడు వంటి ఏ ఒకరిద్దరికో ఆ అదృష్టం పడితే పట్టి వుండవచ్చు కాని, అందరూ ఆ తీరులో అందలం ఎక్కాలంటే ఎట్లా? బాల కొండయ్య గారు సంయమనంతో ఆలోచించి, తనకు అవకాశం వచ్చే వరకు ఓపిక పట్టి, పార్టీని కని పెట్టుకొని వుండడం సమంజసం. రాజకీయంగా ప్రారంభంలోనే తప్పు టడుగులు వేస్తే మిగిలేది ఆశా భంగమే!

దేగా ఆక్రోశం

పెదవి విప్పితే నోటి ముత్యాలు రాలి పోతాయన్నట్లు పత్రికలకు, ప్రకటనలకు దూరంగా, వివాదాలకు ఎడంగా కాలం గడిపే మాజీ జిప ఛైర్మన్ శ్రీ దేగా నారసింహ రెడ్డి వున్నట్లుండి తన నియమానికి నీళ్లు వదిలేశారు. చంద్రబాబు పై ఆయన కింత కోపం. ఎన్నాళ్లి నుంచి లోలోపల రగుల్కు తుందిందో తెలియదు కాని, అప్పుడది లావా వలె బయటకు వచ్చేసింది. తెలుగు దేశం పార్టీ నాయకత్వం నుంచి చంద్రబాబు తప్పు కోవాలని; ఎన్టీఆర్ కుమారులు హరికృష్ణ బాలకృష్ణలలో ఒకరికి ఆ బాధ్యత అప్పు చెప్పాలని డిమాండ్ చేశారాయన. అది పనిగా ప్రెస్‌ను పిల్చి ఈ ప్రకటన చేశారు. ఈ మార్పు జరగకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గతి అధోగతేనని తెగేసి చెప్పారు. పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసే తన బోటి వారికి చంద్రబాబు నాయకత్వంలో చేదు అనుభవాలు ఎదు రౌతున్నాయని ఆక్రోశించారు.

ఆయన ఆవేదనకు కారణం - మొన్నటి రాజ్యసభ ఎన్నికలలో మొండి చేయి చూపడం. ఒంగోలు సీటుకు అభ్యర్థిత్వ నిర్ణయంలో తనను సంప్రదించక పోవడమూ కష్టం కల్గించి నట్లుంది. దాని ఫలితమే ఈ ఆక్రోశం.

పార్ట్ టైం లెక్చరర్ల ఆందోళన కొనసాగింపు

వివిధ కాలేజీలలో పని చేస్తున్న పార్ట్ టైం లెక్చరర్లను రెగ్యులర్ ఉద్యోగుల్గా నియమించాలన్న కోరికతో ప్రారంభించిన ఆందోళనను ఇంకా కొనసాగించ బోతున్నామని సంఘం అధ్యక్షుడు శ్రీ టి. హేమచంద్ర తెలియ జేస్తున్నారు. ఈ మధ్యే వారు హైదరాబాదులో ధర్నా చేసి వచ్చారు. తదుపరి ప్రాంతీయ సదస్సులు 7 తేది మదనపల్లెలో, 14 తేది హైదరాబాదులో జరుగు తాయట.

గురుమూర్తిరెడ్డి రిటైర్- రంగనాథం కొత్త సి.ఇ!



నెల్లూరు విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ గురుమూర్తి రెడ్డి రిటైరైనారు. ఆయనకు విద్యుత్ శాఖోద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. గురుమూర్తి రెడ్డి గారు నెల్లూరులోనే ఏఇగా, ఏడిఇగా, డిఇగా, ఎస్ఇగా, సిఇగా పని చేశారు. ఇంత దీర్ఘ కాలం పని చేసినా వివాదాలకు లోనుకాని అధికారి ఆయన. అత్యంత అరుదైన నిజాయితీ ఆయన లక్షణం. తానొకరికి వుపయోగ పడదు, తన కోసం ఇంకొకర్ని వుపయోగించు కోవడమూ చేతకాదు. పరమ సాత్విక మనస్తత్వం. ఆయన హయాంలో విద్యుతింజనీర్లు స్వేచ్ఛగా, స్వతంత్రంగా గడప గల్గారు. గురుమూర్తి రెడ్డి గారికి మా వీడ్కోలు శుభాకాంక్షలు.

కొత్త సిఇగా తిరుపతి నుంచి శ్రీ రంగనాథం గారు నెల్లూరు వచ్చారు. ఆయనా జిల్లాకు పాత కాపే. ఇక్కడే డిఇగా పని చేశారిది వరకు. మెత్తగా మాట్లాడుతూనే క్రింది వుద్యోగుల చేత చాకిరీ చేయించ గల్గిన సమర్థుడు; స్నేహ

కొరవ 7 పేజీలో

భగవాన్ శ్రీశ్రీ రమణమహర్షి
47వ వర్ధంతి



ఏప్రెల్ 15 తేది కొరుటంపాడు గ్రామంలో రమణాశ్రమంలో జరుగుతుంది. భక్తులు విచ్చేసి పాల్గొన వలసిందిగా ప్రార్థన.
- రమణాశ్రమం





శుభప్రారంభం

10.4.96 బుధవారం ఉదయం 9.30 - 11.00 గంటల మధ్య

సాయి ఏజెన్సీస్

నెల్లూరు, ఆర్ఆర్ వీధి, కెవిసి ప్లాజానందు

B.P.L. EXCLUSIVE SHOW ROOM

శుభప్రారంభ మవుతున్నది. అందరికీ ఆహ్వానం

ప్రత్తి నరశింహులుశెట్టి సాయినాథన్ & కో
నెల్లూరు

మొలగొలుకులు వీడియం బస్తా 750/-
బంగారు పవను 8 గ్రా 4,000/-
వెండి 10 గ్రా 78/-

చింతామోహన్ అంత పదవీ కాంక్ష ప్రదర్శించ కూడదు!

(2పేజీ కొరవ)

స్థానాలలోనూ ఎమ్మెల్యేలు ఉన్నారు. నెల్లూరు, కోవూరు, అల్లూరులలో వారి పార్టీకి స్వంత యంత్రాంగం, కార్యకర్తలు వున్నారు. తెలుగు దేశం ఎమ్మెల్యేలు మనసు పెట్టి పని చేస్తే ప్రచారం విషయమై భానురాజా ఎప్పటికీ తీసిపోకుండా ముందు నిలువ గలరు. కానీ, వారు పని చేస్తారా అన్నదే సమస్య; ఒకటి రెండు రోజులు గడిస్తే కానీ పరిస్థితి అర్థం కాదు.

* * *

తిరుపతి పార్లమెంటరీ స్థానంలోనూ కాంగ్రెస్ ప్రచార రథం నల్లేరు పై బండి వలె పరుగులు తీస్తున్నది. అభ్యర్థి శ్రీ సుబ్రహ్మణ్యం ఎన్నికలకు అపరి చితుడైనా, రాజకీయాలకు నూపరి చితుడే. పినాకినీ గ్రామీణ బ్యాంకు ఉద్యోగస్తుడే అయిన ప్పటికీ గత పదేళ్లుగా నాయుడు పేట రాజకీయాలలో చురుకైన పాత్ర వహిస్తున్నారు. స్వర్గీయ ఓరేపల్లి వెంకట సుబ్బయ్య గారికి, మాజీ మంత్రి పసల పెంచలయ్యకు సమీప బంధువు; భీమవరం పంచాయితీ సర్పంచ్‌గా కొంత కాలం వుండినారు; ఆయన భార్య ఇప్పుడు మండల ప్రాదేశిక నియోజక వర్గం సభ్యురాలు!

జనార్దన రెడ్డి గారి దగ్గర తన విధేయత రుజువు చేసు కోవడానికి ...రు పట్టింది సుబ్రహ్మణ్యానికి; ...ఓ ...ఠాయట్టితో రాజకీయ ...తం క్రింది స్థాయి కార్యకర్తల సొంత ఇబ్బంది కరమో సుబ్రహ్మణ్యాన్ని చూసి అర్థం చేసుకోవచ్చు. అయితే ఒక రకంగా ఇప్పుడదే వుపయోగ పడింది. ఇటు వెంకటగిరి, సూళ్లూరు పేటలలో జనార్దన రెడ్డి అనుచరులు; అటు నాయుడు పేట, కాళహస్తి, తిరుపతిలో వరదరాజ కృష్ణమూర్తి గారు సుబ్రహ్మణ్యాన్ని తమ వాడిగా స్వీకరించి, ప్రచారం ప్రారంభించారు. చెంగారెడ్డి, పసల పెంచలయ్య, ముప్పు రామిరెడ్డిలు ముగ్గురూ మనస్ఫూర్తిగా కాళ్లకు తిరుగు తున్నారు.



తిరుపతి కాంగ్రెస్ అభ్యర్థి ఎస్. సుబ్రహ్మణ్యం

చింతామోహన్ సైతం విశాల దృక్పథంతో కాంగ్రెస్ జెండా పట్ట గల్గితే ఆయన వ్యక్తిత్వానికి వన్నె వచ్చి వుండేది. ఒకటికి మూడు సార్లు ఇక్కడి నుంచి ఎమ్పీ అయ్యారాయన; కేంద్ర మంత్రిత్వం అనుభవించారు. ఎంతటి భాగ్యమది. అంతటితో సంతృప్తి పడి, ఈసారికి వేరె వారికి ఛాన్సు వచ్చినందుకు మనో వైశాల్యం ప్రదర్శించి, సహక రించడం చింతామోహన్ ధర్మం. కానీ పదవి వియోగం తాళలేని అసహనంతో కాంగ్రెస్, తివారి కాంగ్రెస్, బిఎస్పి, ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీలు నాలుగింటి పైనా నామినేషన్ వేశారాయన. అంటే, ఉప సంహరణల లోగా ఏదో ఒక టిక్కెట్ సంపా దించాలనే తహతహ అన్నమాట. చింతా మోహన్ వంటి వారు చేయదగిన పనేనా ఇది?

తిరుపతి - సహజంగా చంద్రబాబు నాయుడుకు ప్రతిష్ఠాకర స్థానం; స్వంత జిల్లాలోనే ఓడి పోయాడన్న అప్రతిష్ఠకు ఆయన సిద్ధంగా వుండరు. అందులోనూ, మెజారిటీ అసెంబ్లీ స్థానాలలో ఆయన ఎమ్మెల్యే లున్నారు. ఆయన అభ్యర్థిని, శ్రీమతి డాక్టర్ రాజశ్రీ. డాక్టర్‌గా ఆమెకు తిరుపతి ప్రాంతంలో మంచి పేరు వుందట.

లక్ష్మీపార్వతి అభ్యర్థి శ్రీ మురుగయ్య - ముద్దు కృష్ణమ నాయుడు అంతే వాసి. అంతకు మించి ఆయనకు అర్హతలేవీ లేవు. చంద్రబాబు పై కక్ష తీర్చు కోవడానికి ముద్దు కాచుకొని వుంటారు. అందువల్ల ఆయన పట్టుదలగా పని చేయవచ్చు. కాని, వారికి సరైన పార్టీ యంత్రాంగం లేదు.

ఇదీ ఇప్పటి పరిస్థితి.

తిరుపతి పద్మనాభరావు మృతి

'ఈనాడు' దిన పత్రిక మాజీ విలేఖరి, సంగీత, సాహిత్యాల పట్ల మక్కువ కలిగిన నాటక రచయిత శ్రీ



తిరుపతి అనంత పద్మనాభ రావు 30 తేది మద్రాసులో మరణించారు. క్యాన్సర్ వ్యాధితో చాలా కాలం నుంచి బాధ పడుతుండి నారాయన!

పద్మనాభ రావు అన్నమాచార్య, త్యాగయ్య నాటకాలు వ్రాశారు. అవి అక్కడక్కడా ప్రదర్శిత మైనాయి కూడా! రోటరీ క్లబ్‌కు అధ్యక్షులుగా, వర్తమాన సమాజం సహాయ కార్యదర్శిగా పని చేశారు.

ఆయనకు ఇద్దరు భార్యలు, ముగ్గురు పిల్లలు. వారి కుటుంబానికి మా సానుభూతి.

నెల్లూరు మార్కెట్

మొలగొలుకులు

9672 పాతవి	5,000/-
9672 కొత్తవి	4,000/-
9674 పాతవి	5,800/-
9674 కొత్తవి	4,000/-
సున్నాలు	3,600/-
మూడు పిడికిళ్లు	3,200/-

నెల్లూరు

నెల్లూరు పార్లమెంటరీ స్థానంలో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఓటర్ల వివరం దిగువ ఇస్తున్నాము. నెల్లూరులో స్త్రీలదే పై చేయి - వారి సంఖ్య 5,94,498 అయితే; పురుషులు 5,88,267 మంది; మొత్తం ఓట్ల సంఖ్య 11 లక్షల 82 వేల 837; ఇందులో 72 సర్వీసు ఓట్లు కలిసి వున్నాయి.

	పు	స్త్రీ	మొ
నెల్లూరు	1,15,865	1,15,163	2,31,028
గూడూరు	84,090	86,048	1,70,138
రాపూరు	84,370	84,951	1,69,321
సర్వేపల్లి	80,870	82,636	1,63,506
ఆత్మకూరు	80,000	79,552	1,59,552
కోవూరు	73,914	75,933	1,49,847
అల్లూరు	69,158	70,215	1,39,373

ఒంగోలు

ఒంగోలు స్థానంలో నెల్లూరు ఓటర్ల సంఖ్య 3,03,084.

కావలి	82,041	81,555	1,63,596
ఉదయగిరి	70,042	69,400	1,39,442

తిరుపతి

తిరుపతి నియోజక వర్గంలో నెల్లూరు జిల్లా ఓటర్లు 3,03,567 మంది వున్నారు.

వెంకటగిరి	74,735	75,581	1,59,316
సూ.పేట	75,061	78,134	1,53,195

నెల్లూరు ముచ్చట్లు

6 పేజీ కొరవ

పాత్రుడు శ్రీ రంగనాథం. ఆయనకు మా స్వాగతం.

ఏసిబి వలలో అర్ అండ్ బి ఇఇ

కావలి రోడ్లు భవనాల శాఖ ఇఇ శ్రీ సుబ్బయ్య ఏసిబి వలలో చిక్కుకున్నారు. యల్లాయ పాళెంలో కృష్ణారెడ్డి అనే రైతుకు చెందిన ఇండస్ట్రీ హాస్టలు ఏర్పాటుకు అద్దెకివ్వను విలువ నిర్ణయించడంలో లంచం అడిగారట; ఆ రైతు ఏసిబికి ఫిర్యాదు చేశారు; వారు వల పన్ని పట్టేశారు.

పంచాంగం

ముహూర్తములు

12 తేది శుక్రవారం రాత్రి 8.46 గంటలకు గృహ ప్రవేశ, వివాహములకు వృశ్చిక లగ్నమున సుముహూర్త మున్నది.

ఏప్రెల్ తిథులు

చైత్రబహుళ

తే 6	శని తదియ	రా.గ.	3.10 వ
తే 7	ఆది చతుర్థి	రా.గ.	1.24 వ
తే 8	సోమ పంచమి	రా.గ.	11.27 వ
తే 9	మంగళ షష్ఠి	రా.గ.	9.13 వ
తే 10	బుధ సప్తమి	రా.గ.	6.54 వ
తే 11	గురు అష్టమి	రా.గ.	4.26 వ
తే 12	శుక్ర నవమి	రా.గ.	2.01 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.

వాణ్యతకు సాటి లేరు - రుచికి పోలికే వుండదు!
కమ్మటి సుగంధ ద్రవ్యాల సువాసనలతో ఘుమఘుమ లాడే
నిర్మల డీలక్స్ వక్కపొడి
సరకు ఉన్నంత వరకు పాత ధరలకే యివ్వబడును.
డీలక్స్ వక్కపొడి ఇప్పుడు 20 పైసలతో తయారవుతున్నది.

SUMMER BATCHES
ఇంగ్లీషు నేర్చుకోంటారా!
(Speaking & Writing)
చెప్పేది తెలుసు - కాని తిరిగి మాట్లాడేది రాదు
నేర్చుకోండి - తెలుసుకోండి - మాట్లాడండి
(కాలేజి / స్కూల్ విద్యార్థులు - మరి ఎవరైనా)
లయోలా కాలేజి
Ph: 29292 20 యేండ్ల సంస్థ
వి.ఆర్.సి. సెంటర్ - నెల్లూరు.



PHILIPS
ఫిలిప్స్
కలర్, B/W టి.వి.లు
రేడియోలు, స్టీరియోలు,
షేవర్లు, వ్యాక్యూమ్ క్లీనర్లు,
మిక్సీలు, ఐరన్‌లు, కుక్కర్లు
అథరైజ్డ్ డీలర్లు ఫోన్:23446
S.S. పాయింట్
Let's make things better

పశువుల మందులు
అన్ని ప్రముఖ కంపెనీల పశువుల మందులు మా వద్ద లభించును.
వివేకా మెడికల్స్
16/1295/3, పొగతోట,
నెల్లూరు. ఫోన్: 27691

పొలం అమ్మబడును
మనుబోలు గ్రానైట్ ఫ్యాక్టరీ వద్ద 19 ఎకరాల మెట్ట పొలం అమ్మబడును బోరు సౌకర్యం కూడా వుంది. కావలసిన వారు, పూర్తి వివరాలకు
హెచ్.వి. కుమారి
25/384-బి, జయలక్ష్మి నిలయం
శేషయ్య నగర్, మెయిన్‌రోడ్డు-1
వేదాయపాళెం, నెల్లూరు.

సరిక్రొత్త రుచులలో తయారు చేయబడుచున్న
విజయ టిపి వక్కపొడి
స్పెషల్ వక్కపొడి
రుచి చూడండి! మళ్లీ మళ్లీ అదే కావాలంటారు
విజయ వక్కపొడి
ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఫోన్: 23372

బలాదిలేహ్యం
నరముల బలహీనత, గుండె దడ, ఆయాసము, బ్లడ్ ప్రెషరు, మొదలగు వ్యాధుల పై పని చేయును. జీర్ణశక్తి, రక్తపుష్టి, బలము ఉత్సాహమును కలిగించును. 200 గ్రాముల సీసా రూ. 45/- మా వద్ద ప్రత్యేక ఆయుర్వేద ఔషధములు లభించును.
జనార్దన ఆయుర్వేద ఫార్మసీ
4/607, ఉస్మాన్‌సాహెబ్‌పేట
నెల్లూరు - 524 002.

కవితా దాహార్తులైన వారికి నుత జలపూరిత సరస్సు!

'చైతన్య కవిత' త్రైమాసిక సాహిత్య పత్రిక; తమ్ము జాను కవిత్వానికే అంకితం చేసుకొన్న పత్రిక. బెంగుళూరు విశ్వ విద్యాలయ ఆచార్యులు శ్రీ తంగిరాల సుబ్బారావు, శ్రీ ఆర్వీయస్ సుందరం - సంపాదకులు. 'పిడేలు రాగాల డజన్' కవి మన తిక్కవరపు పట్టాభి రామిరెడ్డి (పట్టాభి) వీరికి వెన్నుదన్ను. తమ శైరంధ సందించి పత్రికకు అందగా నిలిచిన ఎందరో మహాను భావులు - వితరణ శీలురు.

స్త్రీ వాద కవయిత్రి జయప్రభ ముఖ చిత్రం - అట్ట వెనక పటాభి సతీమణి కె.శే. స్నేహలతా రెడ్డి కమనీయ ఛాయా చిత్రం; పత్రికా మాద ముచ్చటగా ఉంది. అచ్చు తప్పుల సంగతి పక్కన ఉంచితే - పేజీల సంఖ్య తారుమారు కావడం క్షమించరాని నిర్లక్ష్యం. ఇది పత్రిక బాహ్య స్వరూపం గురించి అంటున్న మాట.

ఇక పత్రిక లోలోపలకు పోతే ఆణి ముత్యాల వంటి కైతలు హృదయాన్ని పరవశింప జేస్తాయి. తాము కదులుతూ చదువరులను కదిలిస్తున్నాయి. ఒకటి రెండు మినహాయింపులు లేకపోలేదు. స్త్రీ వాద కవితల్లో కొన్ని ప్రకటనల్లో లాగా 'Statements of Facts' ఉన్నాయి. వీటిని పరిహరించి ఉంటె బాగుండేది.

అయినా దాదాపు అన్ని కవితలూ బాగున్నాయి. ఎంపికలో సంపాదకులు చూపిన శ్రద్ధ మెలుకువ ప్రశంస నీయం. వాయని కృష్ణ కుమారి 'అంతరంగ రోదసి' ముందుగా పేర్కొన దగిన ఉత్తమోత్తమ కవిత. ఆవేశం బుద్ధి శిక్షిత మైనప్పుడు అంద చందాలను దిద్దు కొంటుంది. పాఠకులను ఆనంద రసాబ్ధిలో ఓల లాడిస్తుంది. ప్రతీకలను ఎన్ను కోవడంలోను,

> ## గ్రంథసమీక్ష
> **చైతన్య కవిత**
>
> సంపాదకులు
> తంగిరాల సుబ్బారావు
> ఆర్వీయస్ సుందరం
>
> సమీక్షకుడు
> పాకాల వెంకటకృష్ణయ్య
>
> ప్రతులకు
> ప్రొ. టి.వి. సుబ్బారావు
> తెలుగు డిపార్టుమెంట్
> బెంగుళూరు యూనివర్శిటీ
> జ్ఞానభారతి
> బెంగుళూరు - 560 056
> వెల రూ. 20/-

అభివ్యక్తిలోను, శిల్పంలోను కవయిత్రి చూపిన ప్రతిభ అనన్యమ దృశం. రోదసి శబ్దానికి భూమి, ఆకాశం అని రెండ ర్థాలున్నాయి. పేరు పెట్టడం మొదలు కడ వరకు దాన్ని దిద్ది తీర్చిన వైనం అద్భుతం.

మృతశీలి అయిన మానవుడు అమృతత్వాన్ని అందు కోవడం కవితా వస్తువు. మనిషి సుఖానికి, కష్టానికి మనసే కారణం, దీని మూలం తెలుసు కొంటే ముంగిట్లో మూల ధనం - మోక్షం! లేకుంటే చీకూ, చింతా తప్పదు. ఈ మనసుకు కవయిత్రి తీసుకొన్న ప్రతీక సముద్రం; కడలిలో తరంగాల హోరు; మదిలో కోరికల జోరు. ఫలితం - కలజడి, ఆందోళన. పద్యం ఎత్తుగడ చూడండి.

"పుట్టి బుద్ధెరిగినప్పటి నుండి
- కాల సముద్రపు టంచున చేరి
నిరీక్షణలో వేగటం -
నేనభిమానించే గొప్ప ఆట

అల వెనక అలగా - త్వరపడి
అదే పనిగా

రుతువుల పందెపు పరుగు -
నన్నలరించే ఆత్మీయ సరణి"

ఒక్క వసంతానికే కవులు స్వాగతం పలకడం ఆనవాయితీ. ఈ కవయిత్రి అన్ని రుతువులకూ ఎదుర్కోళ్లు చెబుతున్నది. కష్ట సుఖాలు కావడి కుండలు; ఆటు పోట్లు సహజం; తితిక్ష అవసరం.

"ఉరవడిగా వెనక్కి తిరిగే -
తీర తాడిత తరంగ వేగం

నా వెనుక నేనే పరుగులు
తీస్తున్న

అస్తవ్యస్తపు ఆరాటం - నాకు
నచ్చిన బ్రతుకు పోరాటం"

తీరతాడిత తరంగ వేగమా?
తరంగ తాడిత తీరమా? కాక రెండూనా?
ఎంత ఒరుపైన అభివ్యక్తి! ఎంత గొప్ప భావ చిత్రం! కొమ్ములు తిరిగిన చిత్ర కారుడైనా ఈ భావ చిత్రాన్ని తన కేన్వాసు మీదకు తేగలడా? అందుకేనేమో - కీ.శే. పింగళి లక్ష్మీకాంతం గారు చిత్రకారుడి కుంచె కంటే కవి కలం గరీయసి అన్నారు.

"కాల తరంగం నిర్విరామంగా
- ముందు ముందుకు దూసుకు వస్తూనే
ఉంటుంది.

తీరంగా మారిన నన్ను మారి
మారి

జలసి పొలసి వెనక్కి
జారిపోతూనే వుంటుంది.

తీరస్థశిలా సదృశ మూర్తినైన
నా పాదాలను తడిపి తడిపి
గెలుపు చూడలేని కష్టిఽ
ఓడికగా"

ఇక్కడ కాల పురుషుడు ఓటమి పాలయ్యాడు. మనిషి మహనీయు డయ్యాడు.

"ఆరు రుచులను - అరచేతి
వేప పువ్వు పచ్చడి చేసి-
జీవితాన్ని నేను ప్రాశించే తీరు
పైన

దానికి మక్కువ ఎక్కువ"

ఇక్కడ "అరచేతి" అన్న ప్రయోగంలో రచయిత్రి పొదిగిన గంభీర భావం రసజ్ఞులు గమనించ గలరు.

భగవద్గీతలో చెప్పిన కర్మ యోగం కళలు ఎగజిమ్మే కవిత్వంగా రూపాంతర స్థితిని (Meta Morphose) పొందింది. చప్పిడి శాస్త్రం సరసమైన కవిత్వంగా మారి పోయింది. ఇంత గొప్ప పద్యం రాసిన కవయిత్రి, ఎన్నుకొన్న సంపాదకులు, పాఠకులు ముగ్గురూ ధన్యులు ముమ్మాటికి ధన్యులు.

తర్వాత మెచ్చుకో దగిన కవిత కొలకులూరి స్వరూప రాణి స్త్రీ పద్య - పద్య కవిత్వానికి మొగం వాచిన నా బోటి వాళ్ళకు ఈమె పద్యాలు మంచి ఉపశమనం. చురుకు పుట్టిస్తూ, ... తమైన హాస్యాన్ని ఒలికించే ఈ పద్యం చూడండి.

"తరుణులు పూజలందుకొను
తావులలోన వయారిగొట్టగా సురలను

ఈడ్చి తెచ్చెదరు సుమ్మో!
జనాభమునన్ - విచక్షణా పరులు

లతాంగి సుంత సమభావము
కోసము కొంగు బట్టినా

పరగరె - వంగతోటకడ
బావలవోలె మొగమ్ము చాటుగన్"

"యత్రనార్యస్తు పూజ్యంతే,
తత్ర రమంతే దేవతాః" అనే సూక్తిని పద్యంలో నర్మ గర్భంగా చొప్పించి పురుషులకు సుకుమారంగా అంటించిన చురక.

పురుషాధిక్య సమాజంలో స్త్రీల వెతలను కవయిత్రి ఒక్క సీసంలో మూసపోసిన తీరు హృద్యంగా ఉంది

మిగతా 11 పేజీలో

> ## రాజేశ్వరి ఆలయం
> 4 పేజీ కొరవ

పై చిలకరించి తరింప జేశారు. కుంభాభి షేక మహోత్సవం వైభవో పేతంగా జరిగింది. ఆ తర్వాత కలశాన్ని అమ్మ వారి గర్భ గుడిలోకి తీసుకొచ్చి అంతకు ముందు రోజు స్వీకరించిన కళలను అమ్మ వారికి తిరిగి సమర్పించారు. ఆ తర్వాత ఆలయాన్ని అనుకొని దక్షిణం వైపు నిర్మింప బడిన నూతన కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. ఆ కళ్యాణ వేదిక మీద ఆసీనులై, ఛైర్మన్ శ్రీ కె.వి. రాఘవ రెడ్డిని పెద్ద స్వాముల వారు ఘనంగా సన్మానించి నవ రత్నాల హారం బహూకరించారు. కుంభాభి షేకానికి ముందు శ్రీ చక్రం ప్రతిష్ఠించారు. అంతటితో మహోత్సవాలు ముగిశాయి.

శ్రీమతి కురువాడ లలితమ్మ గానం చేసి రికార్డు చేయబడిన "లలితోపోత్తర శత నామావళి" క్యాసెట్ శ్రీ స్వాముల వార్ల చే ఆవిష్కరింప బడింది.

స్వాముల వార్ల బృందం అంతా పంచ మందితో కూడింది. దేవస్థానం సమీపాన్నే విడిది చేశారు. ఆటు దేవాలయంలో జరిగే కార్యక్రమా... పర్యవేక్షిస్తూ, ఇటు ఇంత మందికీ ఏ చిన్న లోటు లేకుండా అన్ని వసతులూ సూర్చారు రాఘవ రెడ్డి. ఇంటికి పోకుండా రాత్రిపూట దేవస్థానంలోనే చాప వేసుకొని పడుకున్నారు. ఆయన కార్యదీక్ష అలాంటిది.



... ముడుపాళెం గ్రామంలో వినాయకుడి గుడికి శంకుస్థాపన చేస్తున్న దేవకుమార్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ పందిళ్లపల్లి ఆరుణ ...

> ## నెల్లూరు సంగతులు
> 4 పేజీ కొరవ

టొనంతా దడదడలు సృష్టించేశా... మదరాసు బస్టాండులోని నెహ్రూ విగ్రహం వద్ద నుండి పిల్లలతో భారీ స్థాయిలో ఊరేగింపు నిర్వహించారు; మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానంద రెడ్డి ముందు సాగుతుండగా పిల్లలు పూల వర్షం కురిపిస్తుండగా కో ఆపరేటివ్ బ్యాంకు ఆవరణ లోకి చేరే సరికి సైనితనకు ఎదురైన స్వాగతానికి ఉక్కిరి బిక్కిరి అయి పోయారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ కె.ఎస్. రావు అధ్యక్షత వహించగా, సైనీ, ఆనం వివేకానంద రెడ్డి, డాక్టర్ శ్రీధర్ రావు వేదిక పై ఆశీను లయ్యారు. సైనీ విల్సన్ మాట్లాడుతూ స్కూలు పిల్లలలో క్రీడా నైపుణ్యం, ఆసక్తి పెంచాలని, సుదూరం నుంచి బహుమతులు పంచను నెల్లూరు వచ్చినట్లు మనసులోని మాట చెప్పారు. అనంతరం పరుగు పందెంలో విజేతలు కె. రమేష్ కృష్ణ కె. నవీన్, లాంగ్ జంప్ విజేతలు కె. రమేష్ కృష్ణ కె. నవీన్, షాట్ పుట్‌లో విజయం సాధించిన హుస్సేన్, ఎం. నరేష్‌లకు బహుమతులు పంచి పెట్టారు. క్రికెట్, షటిల్ బాడ్మింటన్, ఖోఖో, టెన్నికాయిట్ ఆటల్లో విజేతలకు కూడా ఓపికగా ఆమె బహుమతు లందించారు.

బలమున్నందునే సీటును కోరాం!

నెల్లూరు లోకసభా నియోజక వర్గంలో తమ పార్టీకి బలమున్నందునే సీటును కోరి తెచ్చుకున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి, అల్లూరు ఎమ్మెల్యే జక్కా వెంకయ్య స్పష్టం చేశారు. 1 తేది విలేకరులతో మాట్లాడుతూ వివిధ ప్రజా పోరాటాల్లో 16 మంది కార్యకర్తలను పోగొట్టు కొన్నాం. భూసంస్కరణల అమలు కోసం, కూలి రేట్ల సాధన కోసం పోరాటాలు చేసిన చరిత్ర తమ పార్టీకి వున్నట్లు చెప్పు కొన్నారాయన. కమ్యూనిస్టు పార్టీ పేదల పార్టీ; కుల మతాలకు చోటు లేని పార్టీ; పోరాటాలు, సేవలు గుర్తించి ప్రజలు తప్పక తమ పార్టీకి ఓటు వేసి తీరుతారన్న ఆశాభావం జక్కా వెంకయ్య మాటల్లో కనిపించింది. లక్ష్మీ పార్వతికి నిర్దిష్టమైన ప్రణాళిక కాదని, అసలు ఎన్టీఆర్ వారసత్వం ఆమెకు చెల్లదన్నారు. అంకిత భావం గల పార్టీ కార్యకర్తయిన భానురాజును గెలిపించమని జిల్లా ప్రజలను, మిత్ర పక్షాల కార్యకర్తలను కోరారాయన. సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎం. శ్రీహరి, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి టి.పి. భానురాజా కూడా పాల్గొన్నారు.

ప్రచారానికి ప్రజా నాట్య మండలి సిద్ధం!

పార్లమెంటు ఎన్నికల్లో మార్క్సిస్టు పార్టీ అభ్యర్థి టి.పి. భానురాజుకు అనుకూలంగా ప్రచారం చేసేందుకు ఆంధ్ర ప్రజా నాట్య మండలి రెడీగా వుంది. పాటలు, పల్లె సుద్దులు, నాటికలతో ప్రచారంలో చేసేందుకు మండలానికో దళం సిద్ధంగా వున్నాయట. మొత్తం 300 దళాలు ఎన్నికల ప్రచారం పాల్గొంటాయని ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి వున్నం జనవయ్య తెలియజేస్తున్నారు. ప్రధానంగా హవాలా కుంభకోణం, బిజెపి మతోన్మాదం అంశాలుగా వుంటాయని ఆయన చెప్పారు.

వీడ్కోలు సభ

నెల్లూరు జిల్లా పరిషత్‌లో పనిచేసే ఎ. వెంకురెడ్డి, ఎం. సుబ్బారెడ్డి పదవీ విరమణ చేసిన సందర్భంగా 1 తేది వీడ్కోలు సభ జరిగింది. జిల్లా ముఖ్య కార్య నిర్వహణాధికారి బ్రహ్మేంద్ర రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. డిప్యూటీ సి.ఇ.ఒ. బాలగోపాల్, పిర్తిసాయి, మల్లికార్జున రావు, వాస్తు రామచంద్ర, రవీంద్ర నాథ్, తదితరులు మాట్లాడారు. చివరన పదవీ విరమణ చేసిన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని తూపిలి రాధాకృష్ణయ్య ఎ. రమేష్ రెడ్డి పర్యవేక్షించారు.

సిపిఎం అభ్యర్థికి మెజార్టీ - సోమిరెడ్డి జోస్యం!

పార్లమెంటు ఎన్నికల్లో నెల్లూరు స్థానం నుంచి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి 50 వేల మెజార్టీతో గెలుపొంది తీరుతాడని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జోస్యం చెప్పారు. 30 తేది విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలు చెప్పారాయన. అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ చేసిన మేలుని తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు మరువకుండా భాను రాజా గెలుపుకు కృషి చేస్తారన్నారు.

హవాలా సంచలన చిత్రం

అటీవల దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించిన హవాలా కేసు నేపథ్యంతో రాబోతున్న చిత్రం "థిల్లి థైరీ" స్ఫూర్తితో ఊరిన రాజకీయ వేత్తలను, వాళ్ళను వెన్నంటి తమ ప్రయోజనాలు సాధించు కుంటున్న హవాలా రాయుళ్ళను చంద్రస్వామి లాంటి స్వామీజీలను తనలో ఉంచుకొని సకల మనుషుల మధ్యన "థిల్లి నగర థైరీ" అన్నారు నిర్మాత పారథి దాసరి నాగేశ్వర రావు. అనితరి రాజకీయ వ్యవస్థ మీద దండ యాత్ర సలిపే సి.బి.ఐ. ఆఫీసర్‌గా నేను నటిస్తున్నాను" అంది విజయ శాంతి. సురేష్ గోపి, గీతతో వాలుగు భాషలలో అమితాబచ్చన్ కార్పొరేషన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి భరద్వాజ్ రంగారు.

ఎమ్మెస్‌రెడ్డి నాయనమ్మ

"అదిత్య కన్నడి" అనే మలయాళ చిత్రం ఆధారం. తన వంశాన్ని నిలబెట్టు కోడానికి ఒక స్త్రీ ఎదుర్కొనే సమస్యలు ఈ చిత్ర కథ. నాయనమ్మగా ఊర్వశి శారద తనను తాను మించి పోయారు. మనుమరాలు ఉదయించాలని, ఆ మనుమరిలో మరణించిన తన భర్తను చూసు కోవాలని తపతప లాడిన ఆమె కోర్కె ఎంతకీ తీరలేదు. ముగ్గురు కొడుకులకూ సంతానం కల్పక పోవడంతో ఆమె క్రుంగి, కృంగి గుండె జబ్బుతో మంచ మెక్కుతుంది. ఆమెను బ్రతికించు కోవడానికి కొడుకు సురేష్ తనకు బాబు పుట్టాడని ఆమెతో అబద్ధ మాడతాడు. దానితో కథ ఎన్నో మలుపులు తిరుగు తుంది" అని కథను సూక్ష్మంగా చెప్పారు డైరక్టర్ శివ నాగేశ్వర రావు. ఈ చిత్రంలో శారద, సురేష్, ఊహ, గిరిబాబు, పర్వతనాథం, శివాజీ రాజా, రాళ్లపల్లి, తనికెళ్ళ భరణి, మల్లి కార్జున రావు, అరవ్ లెగ్ శాస్త్రి, రజిత, రాగిణి, రాజేశ్వరి నట వర్గం. సంగీతం: కోటి.



హలో... నీకూ నాకూ పెళ్ళంటలో ఆనంద్, ఆలి

రజనీకాంత్ పై రాధిక అభిమానం!

సెట్ లోపల చాలానేవుగా లైటింగ్ ఏర్పాట్లు జరుగు తున్నాయి. స్టార్ బయట రోజా, రాధిక కూర్చుని ఉన్నారు. మాట్లాడు కోవడానికి ఏదైనా సబ్జెక్ట్ కావాలిగా? "రజనీ కాంత్ రాజకీయాలలో ప్రవేశించనని ఇటీవల ప్రకటన చేశారు కదా? దాని గురించి నీ అభిప్రాయం ఏమిటి? పుటుక్కున అడిగింది రాధిక. " అభిప్రాయం చెప్పేంతటి అనుభవ జ్ఞురాలినా? అంటూ రోజా నవ్వి, ఇలా జవాబిచ్చింది "కొన్ని విషయాలు సంతోషాన్ని కలిగిస్తాయి, మరికొన్ని విచారమూ కలిగిస్తాయి. అటువంటిదే రజని రాజకీయ రంగ ప్రవేశం. ఆయన సరసన మళ్ళీ నటించే అవకాశం రావచ్చునని ఒక వంక ఆనందం; ఆయన రాజకీయాలలోకి వెళ్లకపోతే ఆయన సేవలు పొందే అవకాశం ప్రజలకు లభించదు కదా అని మరో వంక విచారం. ఆయన తప్పకుండా రాజకీయాలలోకి ప్రవేశించి తీరు తారని నేనెంతో ఆశ పడ్డా. ఎంచేతంటే, జయలలిత ఈ ప్రపంచంలో ఎవరికైనా భయపడు తుంది. అంటే - అది ఒక్క రజనీ కాంతికే" అంది రాధిక. ఇద్దరూ నవ్వుకున్నారు.

వినోదం

ప్రతి సినిమా మీద ప్రభుత్వం వినోదపు పన్ను విధిస్తోంది. చిత్రంలో ఎంత వినోదం ఉంటుందో తెలియదు గాని, మానిషా సంస్థ "వినోదం" పేరుతోనే ఒక చిత్రాన్ని నిర్మిస్తోంది. శ్రీకాంత్, రవళి, కోట శ్రీనివాస రావు, బ్రహ్మానందం, అలీ, తనికెళ్ళ భరణి, ఎ.వి.ఎస్. నటిస్తున్న ఈ చిత్రం మే 9న మొదలవు తుంది. కథ, స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం: యస్వీ. కృష్ణారెడ్డి.

ఏప్రిల్ 18న శ్రీకృష్ణార్జున విజయం

బాలకృష్ణ ద్విపాత్రా భినయం చేసిన "శ్రీ కృష్ణార్జున విజయం" చిత్రం ఏప్రిల్ 18న విడుదల వుతుంది. దర్శకత్వం: సింగీతం శ్రీనివాస రావు.

సినీ వివాహంలో లక్ష్మీ పార్వతి

హీరో డాక్టర్ రాజశేఖర్ తమ్ముడు హీరో సెల్వరు తమిళ నాడు సూపర్ వెల్కమ్, హెండ్ బూమ్స్ అండ్ చెస్ట్‌నట్స్ మినిస్టర్ శ్రీమతి ఇందిరా కుమారి కుమార్తె లీతో ముద్రాసులోని జయ లలిత ఫిలిమ్ సిటీలో వైభవో పేతంగా వివాహం జరిగింది. చిరంజీవి, బాలకృష్ణ వగైరా తెలుగు, తమిళ చిత్ర రంగాలనూ, రాజకీయ రంగానికి చెందిన ప్రముఖు లెందరో విచ్చేశారు. ఈ పెళ్ళికి విచ్చేసిన లక్ష్మిపార్వతిని కొందరు పాత్రికేయులు చిన్న ప్రశ్నలతో మినీ ఇంటర్వ్యూ చేయడానికి ప్రయత్నించారు. "వధూ వరులను ఆశీర్వదించడానికి వచ్చానంతే. ఇక్కడ నేనేం చెప్పగలను" -అన్నారు లక్ష్మి పార్వతి; వినుక్కుంటూ రాజశేఖర్, ఆయన భార్య జీవిత ఏ ప్రశ్నలూ అడక్కుండా పాత్రి కేయులను అడ్డు కున్నారు.

నమోదు చేయబడిన కొత్త చిత్రాల పేర్లు

మనీషా ప్రొడక్షన్స్ "నో ప్రాబ్లమ్", సిరి ఫిలిమం ఇంటర్నేషనల్ "పోలీస్ భూతం", ఓం శివ సాయి క్రియేషన్స్ "ఛాలెంజ్ రాజా", శ్రీ అమూల్య ఆర్ట్ ప్రొడక్షన్స్ "లేడీస్ డాక్టర్", సావిత్రి ఆర్ట్స్ "అభయం", సెంచరీ ఆర్ట్ మూవీస్ "అల్లూరు" 2010 ప్రొడక్షన్స్ "ఆడవి", వేసనల్ ఆర్ట్ మూవీస్ " అక్క కావురం", శ్రీ మూవీస్ "ఆంజనేయుడి లీల - యముడి గోల", శ్రీ కళ్యాణ్ కమర్షియల్స్ "చెర్చర పిడుగు", వర్మ పిక్చర్స్ లిమిటెడ్ "దెయ్యం", రాధా మాధవ ప్రొడక్షన్స్ "కరుణా మయుని మహత్యాలు", రాధా చిత్ర "కళ్యాణ మాల", ఓం శివసాయి క్రియేషన్స్ "రాజీ రాముడు", ప్రసాద్ ఆర్ట్ ఫిలిమ్స్ " మా ఇంటి ఆడపడుచు", కితినేని పిక్చర్స్ "నీ బాసిను రారా", అన్నపూర్ణా స్టూడియోస్ "నిన్నే పెళ్లాడతా", వసంత ఆర్ట్స్ "ప్రేమ ప్రయాణం", శ్రీ వెంకట కృష్ణ ఫిలిమ్స్ "పెళ్ళి పత్రిక", శ్రీ పోసుగిరి ప్రొడక్షన్స్ "పెండ్లి పిలుపు", లక్ష్మి శ్రీనివాస ఆర్ట్ ఫిలిమ్స్ "పాప", జయంతి ప్రొడక్షన్స్ "ప్రియా.. ప్రియా.. మధురం", శ్రీ ప్రసన్నాంజనేయ ఫిలిమ్స్ "పాండు", సెంచరీ ఆర్ట్ మూవీస్ "సుభిధ", మహా గణపతి ఫిలిమ్స్ "తారక రాముడు", శ్రీ అఖండ ఫిలిమ్ సర్కిల్ "టక్. టక్. " స్వామి శ్రీనివాస ఫిలిమ్స్ "తండాన తాన", శ్రీ రాజరాజేశ్వరి క్రియేషన్స్ "వన భోజనాలు", టి.ఆర్. క్రియేషన్స్

కొరవ 11 పేజీలో

పెళ్ళాల రాజ్యం - పేలవం!

కథలో పస లేకపోయినా, స్టార్ వేల్యూతో చిత్రాలు గట్టెక్కు గలవన్న నమ్మకంతో కొందరు నిర్మాత లుంటారు. ఆ ధైర్యంతో తీసిన చిత్రమే పెళ్ళాల రాజ్యం. గజి బిజిగా అల్లుకొన్న కథను స్పష్టంగా చెప్పలేక, నటించిన నటీ నటుల స్థాయిలను తగ్గించ లేక పాత్రధారుల చేత అసక్తి కరమైన సంభాషణలు కూడా కనీసం చెప్పించక పోవడంతో చిత్రం పేలవమై పోయింది. ఈ బాధ్యతలన్నీ నెరవేర్చడంలో కథకుడు, సమర్పకుడు, దర్శకుడైన మారి విపల మయ్యాడని చెప్పవచ్చు. ఉమ్మడి కుటుంబాల్లో కోడల్ల మధ్య గొడవలు, కుటుంబాలను ఏ స్థితికి దిగజారుస్తాయన్నదే కథాంశం. అయితే ఈ విషయాన్ని చిత్రంలో పొందు పరచలేదు. అన్యోన్యంగా సాగిపోయే ఇద్దరు తోడి కోడల్ళు ఎవరో పక్కింటి మాణిక్యమ్మ రెండు కారు కూతలు కూయగానే మనసు మార్చుకొని కుటుంబాన్ని చిద్రం చేసుకొనే స్థాయికి చేరడం విస్మారంగా తోస్తుంది. అతిథి పాత్ర పోషించిన సూపర్ స్టార్ కృష్ణను పాటలో ఓ చోట, మరో చోట అనవ్యంగా తగులు కొట్టి వారిగా చూపించడం ఆయన అభిమానుల కాద కలిగించి వుంటుంది. ఈ తరం గ్లామర్ హీరోయిన్లకు పోటీగా అంటూ సీనియర్ నటి మణులు జయప్రద, జయసుధలకు వేసిన ప్రస్పులు, చేయించిన డాన్సులు పరమ రోతగా వున్నాయి. కాని ఒక జూనియర్ డ్యాన్సర్‌కో కలసి పాడున్న హీరోయిన్ రమ్యకృష్ణ పాల్గొనడం ఆమెలోని ఉదాతరను చూపింది.

సుబ్బారావు (చంద్ర మోహన్), గోపాల కృష్ణ (ఆనంద్), బుజ్జి (సురేష్) అన్న దమ్ములు. లక్ష్మి దేవి (జయసుధ) పెద్ద కోడలు; పార్వతి దేవి (జయప్రద) రెండో కోడలు. ఈ ఉమ్మడి కుటుంబానికి వారి తాతయ్య (నట్య నారాయణ) పెద్దగా వుంటారు. ' అన్యోన్యంగా సాగిపోతున్న కుటుంబాన్ని చూసి కళ్ళు కుట్టిన పక్కింటి మాణిక్యమ్మ (వై విజయ) కోడల్ల మధ్య పొగ పెడుతుంది. ఉమ్మడి కుటుంబాలంటే పడని సరస్వతి (రవళి) మూడో కోడలుగా ఆ చిత్రానికి జనార్దన మహర్షి వ్రాసిన మాటలు ఒక్క చోట కూడా పేలలేదు. స్క్రీన్ ప్లే కూడా నీరసంగా నడిపారు. సీతారామ శాస్త్రి, పణ్ణుగ శర్మ వ్రాసిన పాటల్లో మంచి రోజా చూసుకో, గుమ్మా గుమ్మారో పాటలు కొటి సంగీతంలో బాగున్నాయి. విజయ కుమార్ కెమరా పరవాలేదు. నటి నటుల్లో సీనియర్ నటీ మణులు జయసుధ, జయప్రదలో రమ్యకృష్ణ

చిత్రసమీక్ష
అల్లూరు రహం

కుటుంబానికి రావడంతో కలతల పొగ మంటగా మారుతుంది. భర్తలు, భార్యల మాటలు ఇవడాటక పోవడంతో ఆ ఇంటిలో పెళ్ళాల రాజ్యం ఏర్పాటవుతుంది. ఎవరికి వారు వేరు పోను ప్రయత్నిస్తున్న సమయంలో ఆ ఇంటి ఎదురుగా రజని (రమ్యకృష్ణ) చేరుతుంది. ఆమె ఎమ్మా ఉమాపతి (తనికెళ్ళ భరణి) కుమార్తె అని తెలుసు కొని, ఆమె ప్రాపకంలో తమ భర్తల ఉద్యోగాల్లో ప్రమోషన్లు పొందాలని లక్ష్మి, పార్వతి, సరస్వతులు రజనిని ఆశ్రయిస్తారు. కృష్ణవేణి (సుధ) సత్య నారాయణ కుమార్తె అని తెలియ

పోటీమే గుబులు

మొదటి పేజీ తరువాయి

కారణం జనం తమ వెంట వున్నారో లేదో నమ్మకం ఎవరికీ లేకపోవటం ... అంగ బలమో, అర్థ బలమో వుంటే ఎలాగైనా బతికి బట్టకట్ట వచ్చని అన్ని రాజకీయ పార్టీలూ విఖ్యాతిని విడిచి సూత్రాల్ని పక్కన పెట్టాయి.

నంద్యాలలో తెలుగుదేశం మెజారిటీతో ఎన్నికైన ప్రధాన మంత్రి శ్రీ పి.వి. నరసింహా రావు సైతం తన గెలుపు మీద తనకే నమ్మకం లేక ఒరిస్సా రాష్ట్రంలోని బరంపురంలో కూడా నామినేషన్ వేసి ... సిద్ధమవుతున్నారు. రాయలసీమలో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి, కోట్ల విజయ భాస్కర రెడ్డి వంటి ఉద్దండ "దండు" నాయకులు అండ దండలు వున్నా కూడా పి.వి. పిరికి తనంతో బరంపురానికి పరుగులు తీయటానికి 'అభద్రత' కారణమని వేరే చెప్పాల్సిన పని లేదు.

నంద్యాలలో పి.వి మొట్ట మొదట పోటీ చేసినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి వున్నారు. పి.వి. ఎన్నికను ఆయన సవాలుగా తీసుకొని రంగంలో ఎవరినీ లేకుండా చేయటానికి సామదాన ఉపాయాలు ఆచరించారు. ముఖ్యంగా తెలుగు దేశం అధినాయకుడు ఎన్టీఆర్‌ను పోటీ పెట్టవద్దని నచ్చ జెప్పించటంలో జనార్దన రెడ్డి ప్రకాశం పూర్వక పాత్ర నిర్వహించారు. దీనితో పి.వి ఎన్నికకు అడ్డే లేకుండా పోయింది. అయితే ఇదంతా తమ ప్రతాపమేనని చెప్పి వేరే నాయకులు లబ్ది పొందారు; అది వేరే విషయం. కాని ప్రస్తుతం నంద్యాలలో అప్పటి పరిస్థితి కంటే భిన్నమైన ఉద్రిక్త స్థితి నెలకొని వుంది. పి.వి నరసింహా రావు పై ఇప్పుడు దేశం ఉభయ వర్గాలూ అభ్యర్థుల్ని నిలిపాయి. లక్ష్మీపార్వతి తరఫున మాజీ కాంగ్రెస్ మంత్రి శేష శయనారెడ్డి, బాబు తరఫున భూమా నాగిరెడ్డి రంగంలో వున్నారు. దీనితో భుజ బల, బాహు బల గజకర్ణ, గోకర్ణ, టక్కుటమార విద్యలు అన్నీ నంద్యాలలో సాక్షాత్కరించ బోతున్నాయి. నిన్న మొన్నటి దాకా కోట్ల వారి కోటలో వున్న శేష శయనా రెడ్డి పుత్ర, పరివార సహితంగా ఇప్పుడు లక్ష్మీపార్వతి పార్టీలో సాగా వేయటం పి.వి.కి మైనస్ పాయింట్. కాగా భూమా నాగిరెడ్డి ధీమా కూడా పి.వికి ఇబ్బంది కలిగిస్తోంది. అందుకే దీపం వుండగానే ఆయన బరంపురంలో టిక్కెట్టు సర్దుకున్నారు. ఇలా వుండగా గత అసెంబ్లీ ఎన్నికల్లో పరాజితులైన వారికి టిక్కెట్టు ఇవ్వ రాదంటూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న వెర్రి మొర్రి నిర్ణయం వల్ల ఆ పార్టీ తీవ్రంగా నష్టపోయే ప్రమాదంలో పడింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఏక తాటి మీద నడిపి విజయ పథంలో తీసుకెళ్లాల్సిన విజయ భాస్కర రెడ్డి చేతకాని తనం, అలివి మీరిన గ్రూపిజం కారణంగా కాంగ్రెస్ పార్టీ మొత్తం కొట్టుకు పోయింది. కానీ అధినాయకుడైన విజయ భాస్కర రెడ్డికి టిక్కెట్టు ఇచ్చి మిగతా వారిని పాపులుగా చేయటంతో గెలిచే అవకాశాలున్న సీనియర్లు కూడా ఎన్నికల రంగం నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఎన్నికల్లో ఓడి పోవటం అనర్హతే అనుకుంటే గతంలో పి.వి, కోట్ల, ఇందిరా గాంధీ అంతటి వారు కూడా పరాజయం పాలు గాక తప్పలేదు కదా? కాగా తెలుగు దేశం పార్టీ ఉభయ గ్రూపుల్లో కూడా పార్టీ విధేయుల్ని పక్కనపెట్టి అవకాశవాద గోడదూకుడు అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చారు. వీరిలో కాంగ్రెస్ నుంచి వచ్చిన వారే ఎక్కువ. ఎవరికి టి[illegible] ఇవ్వాలని గెలుస్తారు? అన్న విషయానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఉభయ గ్రూపుల అధినాయకులు బహిరంగంగానే చెబుతున్నారు. చంద్రబాబుకు ప్రభుత్వ గుత్తం వుండన్న భయం వెంటాడి నందున మంత్రుల్ని లోక్‌సభ రంగంలోకి దింపక తప్పింది కాదు. నిజానికి చంద్రబాబు శిబిరంలో గెలుస్తామన్న ఆశ ఎక్కడా లేదు. ఎన్టీఆర్‌ను ఆయన పొడిచిన వెన్నుపోటు గాయం ఇంకా ప్రజల గుండెల్లో బాధిస్తూనే వుంది. లక్ష్మీపార్వతి సభలకు వస్తున్న జనం, ఆమెకు లభిస్తున్న ఆదరణ చూస్తుంటే ఎన్టీఆర్ సానుభూతి లక్ష్మీపార్వతికే దక్కుతున్నదని పిస్తోంది. లక్ష్మీపార్వతి శిబిరంలో కూడా అభద్రతా భావం వున్నప్పటికీ చంద్రబాబు శిబిరంతో పోలిస్తే అది లెక్కలోనిది కాదు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి, రాజకీయ పండితుల అంచనాల్ని బట్టి చూస్తే బహుముఖ పోటీలో గెలుపు ఎవరిదో చెప్పడం కష్టమే అయినప్పటికీ కాంగ్రెస్, లక్ష్మీపార్వతిల మధ్యనే ప్రధాన పోటీ ఉంటుందని పిస్తోంది. అయితే చాలా చోట్ల దేశం వర్గాల చీలిక వల్ల కాంగ్రెస్‌కు లాభం కలిగే అవకాశం వుంది.

తెలుగు దేశం పొత్తుతో సునాయాసంగా రెండు మూడు స్థానాలు గెలుచు కుంటున్న ఉభయ కమ్యూనిస్టులకు కూడా ఈసారి దేశం చీలిక వల్ల అభద్రతా భావం వెంటాడుతోంది.

రాష్ట్రంలో అక్కడక్కడా బలం వున్న బిజెపి సీట్లు చీల్చటంలో తన వంతు పాత్ర నిర్వహి స్తుందనడంలో సందేహం లేదు. అయితే గతంలో దక్కించుకున్న సికింద్రాబాద్ స్థానాన్ని ఈసారి నిలబెట్టుకునే విషయంలో ఆ పార్టీలో కూడా భయం, అభద్రత నెలకొని వున్నాయి.

> ### 50 ఏళ్ళ క్రితం
> 3 పేజీ కొరవ

కురియును వరి అపరిస్య కూటమి పండున్
పరదేశ ధాన్యమునకు ఆ
తురపడు దుష్కాల మొదవు
పుణ్యభూమిలోన్
ధాన్యాధిపతి సూర్యుడు
పంటలు అర్ఘ్యాకలి
మంటలు మిన్నెగయు, వర్షః నా
కున్నము, ధ
ర్మంబవి, లాభములే ది
ట్టాంటి వెడ్డకాల మెపుడు రాలేదు సభా
అభిపతి శుక్రుడు
వరపము కురిపించుటకును
వరి మొదలగు తెల్ల పైర్లు వర్థిలజేయన్
ధరలను కల్పించుటకును
వరగుణి శుక్రుండు రైతు వర్గమునకు [illegible]
మేఘాధిపతి శని
[illegible] కురియు వర్ష మ
ఉండ[illegible] దిరుగు లోకము విధానం
బిందలు మిడిమిడికాయు న
తుండు శనిగదా! మేఘ ధర్మము నడుపన్
పశి వాయువుల బలభ్రమలు
చన్నుమహాపోను మిగతా
వచ్చు దరమున్నైన కొంత పురికొల్ప
వలా
దిక్కుము బొక్కలు హరిబ్రది
పిచ్చి ఉభయు మనుచు గాల యా
పెలతలివన్

కాంగ్రెస్ శాసన సభ్యులకు పటేల్ హుకుం

"జనంమో రామచంద్రా" అని



పసుకొన్న ఎం. వెంకట రత్నం

ఒక్కడు గూడ అలమ టించడానికి వీలులేని రీతి పరిపాలన సాగించాల మనం తప్పు చేశామని పరులు అనటానికి వీలు లేకుండా త్యాగము, సేవలనే ధృవతారగా నిడుకొని మెలగాల.

లంచగొండి తనమును నిర్మూలించుట మన ప్రథమ కర్తవ్యం. ఈ నీచతకు పాల్పడే వారెవరైనా కాంగ్రెసులో వుండేదానికన్న ఆత్మహత్య చేసుకోవటం మంచిది.

జిల్లావార్తలు

5 పేజీ కొరవ

ప్రచారం చేస్తే నెల్లూరు సీటు తప్పక గెలుస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎన్. సురేష్ రెడ్డి చెప్పారు. ఆత్మకూరు టౌన్‌లో 30 తేది కార్యకర్తల సమావేశంలో మాట్లాడారాయన. ఎన్నికలు పూర్తయ్యే వరకు సైనికుల్లా పోరాడాలని ఆయన కార్యకర్తలను కోరారు. గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచి గమని[illegible] పోలింగ్ రోజు కమలం గుర్తు పై కార్యకర్తలు దగ్గరుండి ఓటు వేయించాలన్నారు. సమావేశంలో కె. సుధాకర్ రెడ్డి, చిట్టమూరు వెంకురెడ్డి తదితరులు మాట్లాడారు.

గురుదేవి పదవీ విరమణ

కోవూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ శ్రీమతి గురుదేవి పదవీ విరమణ చేసిన సందర్భంగా వీడ్కోలు సభ 31 తేది జరిగింది. సభకు జిల్లా వైద్యాధి



కారిణి ఊర్మిళా రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. గురు దేవి పేరొందిన గైనకాలజిస్ట్ అని కాని ఆమె ఇంత చిన్న ఆసుపత్రిలో పదవీ విరమణ చేయడం బాధగా వుందన్నారు. అనంతరం ఊర్మిళా రెడ్డి దుశ్శాలువా, కప్పి, బంగారు వుంగరం చేతికి తొడిగి, మెమెంటో సత్కరించారు. గురుదేవి ఎందుకిట్లే ఆవేదన భరితంగా మాట్లాడారు. ప్రమోషన్లు రాజకీయ నాయకుల అండతో డబ్బుతో వస్తున్నా యన్నారు. వీడ్కోలు సభలో కోవూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.సి. అబ్రహాం, ఎది.ఎ. కోర్టు మేజిస్ట్రేట్ రజనీ ఉత్ ఎస్.ఐ. ప్రభాకర్, బనముడుగు పిహెచ్‌సి డాక్టర్ నాగరత్నం, తదితరులు పాల్గొన్నారు. పదవీ విరమణ తరువాత గురుదేవి నెల్లూరు శాంతి నగర్‌లో క్లినిక్ ప్రారంభించారు.

రమణ మహర్షి 47వ వర్థంతి

లేగుంటపాడు రమణాశ్రమంలో భగవాన్ రమణ మహర్షి 47వ వర్థంతి ఏప్రెల్ 15 తేది అఖండానంద యోగి అధ్యక్షతన జరుగుతుంది. ఈ సభకు స్వామి సిద్ధేశ్వరా నంద అధ్యక్షత వహిస్తారు.

> ### జనవాణి
> 3 పేజీ కొరవ

ఫోటో గుర్తింపు కార్డుకు ఇక చెల్లుచీటి!

ఓటర్లందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఈ గుర్తింపు కార్డులు గాని పూర్తికాక పోతే ఎన్నికలు నిర్వహించేది లేదని ఎన్నికల కమీషన్ మొదట ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు కమీషనర్ శేషన్ దెబ్బకు భయపడి కోట్లాది రూపాయలు గుర్తింపు కార్డుల కోసం ఖర్చు పెట్టాయి. అయినా ప్రజలు ఫోటో గుర్తింపు కార్డుల పట్ల ఏ మాత్రం వుత్సాహం చూపలేదు. ఓటర్లలో ఎక్కువ మంది నిరక్ష రాస్యులు, పేదలు వుండడం వల్ల జీవనోపాధి కోసం ఎక్కడికో తరలి పోయిన వారు కార్డుల గూర్చి పట్టించు కోలేదు. మధ్య తరగతి కుటుంబాల్లో వుద్యోగులు, ఉన్నత ఆదాయ వర్గాల్లో సైతం ఈ విషయమై సరిగ్గా స్పందించ లేదు. ఓ మంచి కార్యక్రమానికి జనం నుంచి తగినంత ప్రోత్సాహం లభించక పోవడం [illegible] ఫోటో గుర్తింపు కార్డుల కార్యక్రమం మూలనబడి పోయింది. ఎన్నికల కమీషనర్‌గా శేషన్ పదవీ విరమణ చేసిన తరువాత ఈ కార్డుల గూర్చి పట్టించుకొనే కమీషనరే వుండరు. ఈ కార్యక్రమానికి ఇక ఫుల్‌స్టాప్ పెట్టినట్లె భావించాలి.

బుచ్చి -పి. వినోద్ కుమార్

నెల్లూరులో చరిత్ర సెమినార్

ఇటీవల నెల్లూరులో నిర్వహించిన 'స్వాతంత్రోద్యమ చరిత్ర - సింహపురి మండలం' సెమినార్ నిర్వాహకులు అభినంద నీయులు. వ్యయ ప్రయాసల కోర్చి, ప్రముఖులచే పరిశోధక పత్రాల సమర్పణ, స్వాతంత్ర్య యోధుల చిత్రాలు, అమూల్యమైన లేఖలు కలిగిన ఎగ్జిబిషన్ నిర్వహణ సామాన్యమైన విషయం కాదు. డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి, పాత్రికేయులు గోపాల కృష్ణ, చరిత్ర కారులు, అధ్యాపకుల రాకతో పాటు మధురాంతకం మాధవ రావు సన్మానం వంటి విశేషాలు ఎన్నో వుండినాయి. వాండు పురం, ఇతర సుదూర ప్రదేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. ఎటొచ్చీ మన నెల్లూరు జిల్లాలోని కొన్ని కళాశాలల నుంచి ప్రతి నిధులు రాకపోవడం శోచనీయం. జిల్లాలోని చరిత్ర, రాజకీయ శాఖల అధ్యాపకులు ఈ అవకాశాన్ని ఎందువల్ల ఉపయోగించు కోలేక పోయారో? కనీసం ఒక్కో కళాశాల నుంచి ఒక్కరైనా ప్రతినిధులుగా వచ్చి వుండాల్సింది. సభికులుగా స్థానికంగా వున్న విద్యార్థులు, అధ్యాపకులు వచ్చి వుంటే బాగుండేది. జాతీయోద్యమ చరిత్రలో మన జిల్లాకు ఎంతో ప్రాముఖ్యత వుందని ఈ చరిత్ర సదస్సు చాటి చెప్పింది.

కావలి -శె.సుజాత నాగరాజరావు

సూళ్లూరుపేట వాసులపై ఆర్టీసి అధికారుల కక్ష

సుమారు 40 వేల జనాభా కల్గి అనేక గ్రామాల కూడలియైన సూళ్లూరు పేట నుండి జిల్లా కేంద్రమైన నెల్లూరుకు నేరుగా బస్సు సౌకర్యం లేదు. ప్రతి దినం వ్యాపారస్తులు, వుద్యోగులు, విద్యార్థులు, సూళ్లూరు పేట నుండి నెల్లూరుకు ప్రయాణం చేస్తుంటారు. వీరంతా మద్రాసు ప్రైవేట్ బస్సులు, సత్య వేడు నుండి నెల్లూరు వచ్చే బస్సుల కోసం ఎదురు చూడాల్సి వస్తున్నది. ఈ బస్సుల్లో ఎక్కినా కూర్చొనేందుకు [illegible]ండవు. నెల్లూరు చేరేందుకు పట్టే 3 గంటలూ నిలబడాల్సి వస్తున్నది. దీనివల్ల వృద్ధులు, స్త్రీలు, పిల్లలు పడరాని పాట్లు పడుతున్నారు. 7 గంటల తర్వాత రాత్రి వేళల్లో నెల్లూరు నుండి సూళ్లూరు పేటకు బస్సు సౌకర్యం లేదు. మద్రాసు వెళ్లే శ్రీశైలం, కనిగిరి, ప్రొద్దుటూరు, అమలా పురం బస్సులు పది గంటల పైన వున్నా వాటిలో సీట్లు దొరకవు. సూళ్లూరు పేట పెద్ద నాయకులకు ఈ విషయాలు పట్టవు. సూళ్లూరు పేటకు డైరక్టు బస్సులు నడపాలన్న స్పృహ ఆర్టీసి అధికారులకు ఎందుకు కల్గడం లేదో అర్థం కావడం లేదు.

-కాళహస్తి సుబ్రహ్మణ్యం
సూళ్లూరుపేట

ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలి!

బంగ్లా దేశ్‌లో ప్రజాభి మానాన్ని కాదని ఎన్నికలు జరిపిన ఖలీదా జియా ప్రభుత్వం భ్రష్టు పట్టింది. ప్రతి పక్షం కోరిక మేరకు అపద్ధర్మ ప్రభుత్వం ఏర్పాటు చేసి ఎన్నికలు నజావుగా జరిపి వుంటె ఈనాడు ప్రభుత్వ యంత్రాంగం స్తంభించేది కాదు. కేంద్ర కార్యాలయ వుద్యోగులు యావన్మంది ప్రజాదరణ లేని ఖలీదా ప్రభుత్వం క్రింద పని చేయమని విధులను బహిష్కరించారు. ఖలీదా జియా చివరికి దిగి రాక తప్పలేదు. మొదటనే కొంచెం వివేకంగా ప్రవర్తించి వుంటె ఈ పరిస్థితి వచ్చేది కాదు. వ్యయ ప్రయాసలు కూడా తగ్గేవి. ఏ అధికార యంత్రాంగ మైనా న్యాయ బద్ధమైన రాజ్యాంగాన్ని అమలు చేయాలి. మన దేశంలో అత్యున్నత రాజ్యాంగ అధికారం వల్లే పలువురు నాయకులు హవాలా కేసుల్లో చిక్కు కున్నారు.

నెల్లూరు -టి. నారాయణ

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-
అర సం. చందా రూ. 50/-

ఓహో నా పెళ్ళంట 9 పేజీ కొరవ

సినిమా చాలా మెరుగ్గా వుంది. నటేష బ్యానర్ కదా - ఒళ్ళు దగ్గర పెట్టుకొని మరల తీసింది.

సినిమా హాస్యంతోనే ప్రారంభమవుతుంది. వల్లభరావు (కోట శ్రీనివాస రావు) మనవడి వార్తైనా మంచి చనుకుడు. వయసులో వున్నప్పుడు అతనికి చాలా ప్రేమ కథలున్నాయి. ప్రేమ మజా తెలిసిన వల్లభరావు పెళ్ళికుడు వచ్చిన తన మనవడు హరి (హరీష్) ని ఒక పిల్లను ప్రేమించమంటారు. హరికి ప్రేమ పాఠాలు చెప్తారు. ప్రేమించదానికి వల్లభ రావే ఆడ పిల్లల్ని ఏర్పాటు చేస్తారు. ఏ అమ్మాయిని ప్రేమిస్తే ఆ అమ్మాయితోనే నీ పెళ్ళి జరిపిస్తానని వల్లభ రావు హరికి చెప్తారు. సినిమాలోని ఈ భాగం మంచి హాస్యంతో రక్తి కట్టింది.

ఇది యిలా వుండగా మాధవ రావు (డి. రామా నాయుడు) అనే వ్యాపార వేత్త కుమార్తె సుధ (సంఘవి) తనకు నచ్చిన యువకుణ్ణి ప్రేమించి పెళ్ళి చేసు కోవాలను కుంటుంది. కాని తండ్రి ఆమెకు మరొక సంబంధం చూస్తారు. అది యిష్టం లేక సుధ మగ వేషం వేసుకొని ఇంట్లో నుంచి పారి పోతుంది.

హరికి అతని తండ్రి తెచ్చిన సంబంధం యిష్టం లేక ఆడ వేషం వేసుకొని ఇంట్లోంచి పారి పోతాడు. సౌందర్య అని పేరు పెట్టు కుంటారు. మగ వేషంలో సుధ, ఆడ వేషంలో హరి శ్రీశైలం చేరుకుంటారు. లచ్చన్న (వేలు) నడుపుతున్న హోటల్ గదిలో దిగుతాడు ఆడ వేషంలో వున్న హరి; అక్కడ ఆడ హరికి ఎన్నో సమస్య లెదు రవుతాయి. సబ్ ఇన్స్‌పెక్టర్‌తో (గోకిన రామారావు), కంపెనీ మేనేజర్ మన్మధ రావుతో (ధర్మవరపు సుబ్రహ్మణ్యం) నానా అగచాట్లు పడవలసి వస్తుంది. ఈ సన్నివేశాల్లో ఆహ్లాదకరమైన సందడే సందడి. నవ్వు ముంచు కొచ్చేస్తుంది.

తమ తల్లి దండ్రులు పెళ్ళి చెయ్యాలను కున్నది తమిద్దరి కేనని హరి, సుధ తెలుసు కుంటారు. ఇల్లు చేరు కుంటారు. ఇక్కడ కథకు ఒక నేరము. పరిశోధన జోడించారు దర్శక రచయిత. మాధవ రావు, గోపాలం, రాఘవ కలిసి వ్యాపారం చేస్తుంటారు. ఇద్దరు భాగస్తుల ఆస్తి కొట్టేసేందుకు గోపాలం రాఘవను చంపి ఆ నేరం మాధవ రావు మీద మోపుతాడు. వల్లభరావు తన మనమడు హరి చేత మరలా ఆడ వేషం కట్టించి గోపాలం (కోట శంకర రావు) కుమారుడి (బాబూ మోహన్) మీదకు పురమాయించి హత్యా నేరం అసలు రహస్యం తెలుసు కుంటారు. హరి, సుధ ఒకటవుతారు.

కథ తమాషాగా సాగుతుంది. హాస్యానికి సంబంధించి తన విలక్షణమైన శైలిని ప్రతి సన్నివేశంలోనూ ప్రతి పాత్ర పోషణలోనూ చూపాడు జంధ్యాల.

ఇంత వరకు నిర్మాత రామా నాయుడు అతిథి పాత్రలు పోషించే వాడు, కప్పుడు ఈ సినిమాలో హీరోయిన్ తండ్రి మాధవ రావు పాత్రను చలాకీగా పోషించారు. హరీష్ ఆడ వేషంలో ముద్దొస్తున్నారు. సంఘవి చక్కగా నటించింది. ఫోటో కె. నాయుడు కెమెరా పనితనం మెచ్చుకో తగింది. "చిలిపి అందని శైలకు పొందని పిల్లి

"ముసిపిన సింగారం" పాట శ్రీలేఖ సంగీతంలో రుచిగా వుంది. మిగతా పాటల్లో జాంపండులా చిలక ముక్కు చిన్నదానా కమ్మగా వుంది.

పెళ్ళాల రాజ్యం
9 పేజీ కొరవ

రంగంలోకి దిగి తన బావలు, అక్కలను ఒక ఆట ఆడించి, ఆతయ్యతో తన తల్లిని కలిపి ఆ కుటుంబాలలో రేగిన కలతలు రూపు మాపుతుంది.

దవరి పోటీ పడి నటించినా పోషించిన పాత్రలు పరిపక్వంగా లేవు. చవట భర్తలుగా చంద్ర మోహన్, ఆనంద్, సురేష్ భేషుగ్గా నటించారు. బ్రహ్మానందం ఈగల మోత ఓ మోస్తరుగా పేలింది. మొత్తానికి దర్శకుని వైఫల్యం వల్ల చిత్రం ఆశించిన రీతిలో లేదు.

సినిమా
9 పేజీ కొరవ

"వదినా మరిది", సుభద్రమ్మ ఆర్ట్స్ "త్యాగు", సువర్ణా ఫిలిమ్స్ "ప్రకంపన", సాయి భవానీ సినీ క్రియేషన్స్ "ఛూ మంత్రకాళి", తిలక్ రోజా ఫిలిమ్స్ "హీరో అల్లుడు", ఆలాపన మూవీ మేకర్స్ "ముత్యాల కూతురు", అర్జున్ ఆర్ట్ ప్రొడక్షన్స్ "పెళ్ళి పందిరి - శుభలేఖ", శ్రీ వాణి ఆర్ట్ కంబైన్స్ "ఆమెకు ఇద్దరు", శ్రీకర్ ఆర్ట్ ప్రొడక్షన్స్ "వార్త", లక్ష్మి ఇంటర్నేషనల్ "సింహంతో చెలగాటం", విక్టరీ మూవీస్ "అమ్మా, నాన్న కావాలి", సూపర్ హిట్ మూవీ మేకర్స్ "ఎన్‌కౌంటర్", కవితాలయ ప్రొడక్షన్స్ "ముత్తు", శ్రీ సాయి చిత్రాలయ ఫిలిమ్స్ "ప్రజాదళం", సుందర్ థియేటర్స్ "శివ పార్వతి", ప్రకాష్ మూవీ మేకర్స్ "కార్మికుడు", ఎ-1 మూవీ మేకర్స్ "విశ్వితార్థం", శరణం స్క్రీన్స్ "అరుదొంగ - నాగకన్య" తిరుమల సినీ ఆర్ట్స్ "మా విడాకులు" సూరజ్ మూవీస్ "అధికారి".

తమిళ డైరక్టర్ నిర్మించే "తారక రాముడు"

రజనీ కాంత్, కమల హాసన్‌లతో చిత్రాలను డైరక్ట్ చేసిన ఆర్.వి. ఉదయ కుమార్ శ్రీకాంత్, సౌందర్య నాయికా నాయకులుగా "తారక రాముడు" చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పెద్ద హీరోల ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకొని చిత్రాలు తీయాలి. అదే చిన్న చిత్రం అయితే కావలసిన విధంగా తీసుకోవచ్చు. నా టేలెంట్ నిరూపించు కోవడానికి వీలుంటుంది" అన్నారాయన. ఇంకా సుజాత, కోట శ్రీనివాస రావు, బ్రహ్మానందం, బాబూ మోహన్, మనోరమ, అనంత రాజ్‌లు కూడా నటించే ఈ చిత్రానికి రచన: ఎం.వి.ఎస్. హరనాథ రావు, సంగీతం: కోటి. ఛాయాగ్రహణం, సమర్పణ: ఎం. సుధాకర్.

"గిల్లి కజ్జాలు"

అగ్గి పులల, సబ్బు బిళ్ళ, కుక్క పిల్ల లాంటివేవీ కవితకు అనర్హం కావని శ్రీశ్రీ ఏనాడో తెలిపాడు. సినిమా టైటిల్స్‌కు కూడా ఏదీ అనర్హం కాదేమో అనిపిస్తోంది. శ్రీకాంత్, రమ్యకృష్ణలతో తయారయ్యే ఒక చిత్రం పేరు 'గిల్లి కజ్జాలు'; దీనికి మాతృక ఒక మలయాళ చిత్రమని డైరక్టర్ రవిరాజా పినిశెట్టి తెలిపారు.

మోహన్‌బాబు సొంత చిత్రం

'బాబు ఎం.ఎల్.ఏ.' చిత్రాన్ని మోహన్ బాబు ఎందుకు తీయడం లేదో తెలియదు కాని ఇప్పుడు నక్సలిజం ప్రధానాంశమైన ఒక ఇతివృత్తాన్ని తెర కెక్కించ బోతున్నారట; విద్యార్థులు, మేధావులు, విజ్ఞానులు - అలాంటి వారితో కూడా నక్సలైట్లు తాము కంకణం కట్టుకున్న సమ సమాజ లక్ష్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసు కొంటున్నారు. అందుకే వారంటే నాకెంతో అభిమానం. వారి సైద్ధాంతిక నిబద్ధత, వారి కార్యదీక్ష, సమాజం కోసం వారు పోరాటం జరిపే తీరు నన్నెంతో ఆకర్షించాయి" అన్నారు తండ్రి కొడుకులుగా ద్విపాత్రలు నిర్వహించే మోహన్ బాబు. రచన: పరుచూరి సోదరులు, సంగీతం: వందే మాతరం శ్రీనివాస్. ఏప్రెల్ 25 న ప్రారంభోత్సవం" అన్నారు ఈ చిత్రానికి దర్శకత్వం నెరపే బి. గోపాల్.

గ్రంథసమీక్ష
8 పేజీ కొరవ

కదలిన నౌక చిక్కు
మెదలుటింకొక చిక్కు

అడుగు ముందు వేయుట సలుచిక్కు

మోమున చిరు నవ్వు మొలచిన బల్ చిక్కు

కనురెప్పలెత్తిన కద్దు చిక్కు

ఇరుగు పొరుగుతోడ చొరవ ఏదో చిక్కు

చట్టాల జూచిన గట్టి చిక్కు

పల్లెత్తి పలికిన వల్లమాలిన చిక్కు

మోమాట మంతకు మునుపె చిక్కు

చిక్కులను బెట్టకుంటయె చెడ్డ చిక్కు

రొడ్డి దారుల జనకుంట చెడ్డ చిక్కు

ముదితగా జన్మయెత్తుట మొదటి చిక్కు

తోచదెటు చేయుటయో దీని తుక్కు తుక్కు

చక్కని కవిత్వం చెప్పల్లే కొండేపూడి నిర్మల కవితలకు ఈ పత్రికలో చోటు లేక పోవడం చిత్రంగా వుంది. ఆమెలో కమిట్ మెంట్ లేదనా? ఆమె కవితలలోని పన్నెకు వాసికి నాన్ కమిటల్‌గా ఉండడమే కారణం. కమిట్‌మెంట్ కళ్ళ జోడు సత్యాన్ని సమగ్రంగా దర్శించ జాలదు. సంపాదకులు పెద్ద పొరపాటు చేశారు.

జయప్రభ స్త్రీ వాద కవితల్లో ఆవేశం హెచ్చు; ఆలోచన లొచ్చు. పట్టదాని కసి కవిత్వాన్ని మింగేస్తూంది- కేవలం పూనకం కవిత్వం కానేరదు. మాట వరసకు 'పైట' తగలేద్దాం. దాని స్థానంలో ఏమి ఉండాలో? ఏమి లేకుండా బోర విరుచుకొని పోవడమా? బరితెగించిన తనం (Permissive ness) స్వేచ్ఛ అనిపించుకోదు. లైంగిక స్వేచ్ఛ ఎక్కడికి లాక్కుకు వుంది? 1960లో ఫ్రాన్సులో వచ్చిన Permissive Society ఉద్యమానికి మన స్త్రీ వాదం వకలు కాదు కదా? అతి సర్వత్రా వర్జయేత్, కడకు చలం అయినా చలంలో నక్కిన సంగతి ఇంతలోనే మరచి పోతే ఎలా? కార్తి ఓర్పు. వేర్పు చూపక పోతే ఇది నగరాల్లోని మధ్య తరగతి మహిళల ఉబుసుపోక విద్యగా మిగిలిపోయ్యే ప్రమాదం వుంది. కొలకలూరి స్వరూప రాణి అన్నట్లు-

సంఘర్షణ ప్రాప్తి పాడవకపోతే

వార్త - వాత

"హవాలా నేతల చుట్టాలకు టిక్కెట్లు"

నేతల తలరాతలు
చట్టు బందలైననేమి?
పార్టీ టిక్కెట్లు దక్కక
పరువు పోతేనేమి?
చుట్టాల పేరుతో టిక్కెట్లు
మళ్ళీ మళ్ళీ హవాలా ముచ్చట్లు

"ఎన్నికల ఫలితాలు నా పాలన పై రిఫరెండం కాదు" చంద్రబాబు

ప్రజలే దేవుళ్ళంటూ
ప్రజల వద్దకే పాలనంటూ
పైనల్లేక పోయినా
కొత్త పథకాలు ప్రకటించి
హామీలు వికటించి
మైరెత్తిన బాబుకు
ప్రజల తీర్పు శిరోధార్యం
కాదా? అనివార్యం!

"నంద్యాల, బరంపురంలలో పివి నామినేషన్"

నంద్యాలనష్టీట ముంచుతుందని
బరంపురంలో బంపర్ డ్రా కట్టి
భవిష్యత్తు భద్రం అనుకుంటే
హవాలా దివాలాతో
దెబ్బతిన్న కాంగీయులు
చూస్తూ... ఊరుకుంటారా? వి.వి.

సమస్తం బట్టీ పట్టిన పద్యం
సమన్వయం వెన్నెలై విరియకపోతే

సకలం దీర్ఘశోక గీతం
సమన్వయమే కుదిరినాక
సంఘర్షణకు తావుండదు
వేకువ రేకులు వేసినాక
చీకటికి చోవుండదు
జీవితం ఈ రెండింటికి మధ్య
జీవురించిన సంధ్య

రావులపల్లి సునీత 'చరిత్ర లిఖిస్తున్న నిజం' బాబ్రీ మసీదు విధ్వంసం వెనుక దాగి వున్న రాక్షస "రాజ్యాధికార కాంక్ష"ను బట్ట బయలు చేస్తున్న మంచి కవిత. శివాకాల్లు లక్ష్మి మోహన్ "పరుగు పందెం" అకసాన ఉండే హరివిల్లు పై ఆశ. అందుకోసం ప్రయాస. అయినా నిరాశ. ఎంతకూ చేతిక్కని దాన్ని, ఇంగ్లీషులో Wil - O - the - Wisp అంటారు. నేటి మానవుడి ఆరాటం, పోరాటం అంతా దీని కోసమే అని ధ్వని.

పేరు పేరునా చెప్పటం సాధ్యపడటం లేదు - స్థలం కొరత వల్ల అన్నీ మేలిమి కవితలే. "కవిత్వమొక తీరని దాహం" అన్నారు శ్రీశ్రీ. కవిత్వ దాహార్తులకు చైతన్య కవిత 'సుజలపూరితమైన చలివ్రు'.

'భారతి' లేని లోటును చైతన్య కవిత తీర్చ గలదని ఆశిద్దాం.

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-
అర సం. చందా రూ. 50/-
విడిప్రతి రూ. 2/-

పొలం అమ్మబడును

ఇందుకూరుపేట - మైపాడు రోడ్డు మెయిన్ రోడ్డుకు ఆనుకొని మొత్తలు గ్రామములో సుమారు 10 ఎకరములు వరి, చేపల గుంటలకు, రొయ్యలకు అనువైన భూమి అమ్మకమునకు కలదు.

జి. సీతారామమ్మ
మొత్తలు గ్రామం, నరసాపురం పోస్టు
ఇందుకూరుపేట మండలం
నెల్లూరు జిల్లా

ఎలెక్షన్

కాంగ్రెస్ - బిజెపి - టిడిపి - టిడిపి (ఎన్‌టిఆర్) - సిపిఎం మరియు ఇండి పెండెంట్స్ బ్యానర్లు - జండాలు - బ్యాడ్జిలు - వాల్ స్టెన్సిల్స్, కార్ & జీప్స్ కటౌట్స్ తోరణాలు రెడీగా వున్నాయి. వెంటనే డెలివరి

ఫోన్: 31592

Estd:1946 - Regd. Unit

ముని ఆర్ట్స్
సంతపేట - నెల్లూరు
1952 భారతదేశ తొలి ఎన్నికలకు కటౌట్ రూపకల్పన చేసిన ఏకైక సంస్థ

కోవూరు సబ్ కోర్టులో

I.A. 355/94: O.S. 105/91
State Bank of India (Nellore Town) rep. by its Manager
-పిటీషనరు

Vs

1) జి. వెంకట సుబ్బయ్య (died) వగైరాలు ఫైనల్ డిక్రీ పిటీషను మీద నోటీసు -రెస్పాండెంట్లు

To
B1, జి. వెంకటేశ్వర్లు,
S/o. రామానాయుడు
సౌత్‌ఆములూరు,
నెల్లూరు జిల్లా అనువార్కి

పై నెంబరున పిటీషనరు, పై నంబరు ప్రిలిమినరి డిక్రీ అనుసరించి ఫైనల్ డిక్రీ పొందుటకు పిటీషనరు వగైరాల పైన దాఖలు చేసినందున, నోటీసు నిమిత్తం పై పిటీషనరు మీద 22.4.96 తేదికి వాయిదా వేసి వున్నది. మీరు పై కోర్టుకు పై తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనేది. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించ బడును.

కోవూరు ఉడాలి సుబ్రహ్మణ్యం
29.3.96 పిటీషనరు వకీలు

రాజమోహనరెడ్డి రాకతో అంతా తారుమారు!

ఒంగోలులోనూ వేడి పుట్టింది!

చప్పుగా, సందడి లేకుండా, వసవి ట్రాఫిక్‌గా, ఎదురు లేకుండా, ఫలితం కోసం ఎదురు చూడనవసరం లేకుండా జరిగి పోతుందనుకున్న ఒంగోలు లోకసభా స్థానం ఎన్నిక వున్నట్లుండి రసకందాయంలో పడింది; రంజు రంజుగా తయారైంది; రాజకీయ వాదులు లొట్టలు వేసుకొనేంత పసందు సంతరించు కున్నది. 31 తేది సాయంత్రం వరకు ఈ నియోజక వర్గం ఎన్నికలో సందడే లేదు. కాంగ్రెస్ అభ్యర్థినిగా శ్రీమతి మాగుంట పార్వతమ్మ పేరును తొలి జాబితాలోనే ప్రకటించింది అధిష్టాన వర్గం. ఆమెకు పోటీగా ఎవర్ని నిలపాలి? ఎవరైనా వుపయోగం వుంటుందా? ఎవరో ఒకర్ని పేరుకు పెట్టి, సరి పెట్టేస్తారా? ఆ ఎవరో ఒకరిగా వుండడానికైనా ఎవరైనా ముందుకు వస్తారా?... వంటి ప్రశ్నలతో నీరసంగా వుండింది వాతావరణం. సుబ్బరామ రెడ్డి గారి మరణపు విషాదం, తత్ఫలిత సానుభూతి పవనాల ధాటిగా ప్రత్యర్థు లెవరైనా సరే - గాలికి కొట్టుక పోక తప్పదనే అభిప్రాయం సర్వత్రా వ్యాపించి వుండడంతో ఈ నిర్లిప్తత, నెలకొన్నది. ఉభయ తెలుగు దేశం పార్టీలు అభ్యర్థుల వేటలో విఫలమై, చతికిల బడినట్లు కన్పించాయి.

కాని, హఠాత్తుగా శ్రీ మేకపాటి రాజమోహన రెడ్డి రంగ ప్రవేశం చేశారు. చివరి నిముషం వరకు కాంగ్రెస్ టిక్కెట్టై ఆశతో, ఆ తర్వాత పోటీ వ్యర్థమనే వూగిస లాటలో వుండిన రాజమోహన రెడ్డి గుండె దిటువు చేసుకొని, అమీ తుమీ తేల్చు కోవాలనే సంకల్పంతో పోటీకి సిద్ధపడి, చంద్ర మంత్రోప దేశం స్వీకరించారు. ఆయనంత ధైర్యం చేస్తారని సాధారణ రాజకీయ వాదులే కాదు - ఆయన స్వంత అనుచరులూ వూహించ లేదు; వున్నట్లుండి, పూనకం వచ్చిన వాడి వలె కవచ ఖడ్గాలు ధరించి కదన రంగంలోకి హై జంప్ చేశారాయన. తను పిరికి వాడ్ని కాదని నిరూపించ దలచి నట్లున్నారు.

ఆయనేగనుక లేకుంటే చంద్రబాబుకు ఈ నియోజక వర్గంలో అభ్యర్థే దొరికే వాడు కాదు. ఆయనలో అంత ఆవేశం కల్గడానికి - 1991 నుంచి రాజకీయ వకాశం కోసం ఎదురు చూసి, చూసి విసిగి వేసారి, కాంగ్రెస్ పై కల్గిన విరక్తి; సుబ్బరామ రెడ్డి గారి హత్యోదంతంలో తన రాజకీయ ప్రత్యర్థులు కుత్సితంతో వేసిన నీలాప నిందలు కారణంగా వుండవచ్చు ఆ అన్యాయపు నిందల ద్వారా తనను రాజకీయంగా హత మార్చేశామని, ఇక



పోటీయే వుండదనుకొంటే పరుగులు పెట్టే పరిస్థితి; పార్వతమ్మకు పెద్ద ప్రయాసే!

తాను జనం ఎదుట నిలబడే పరిస్థితి రాదని తన ప్రత్యర్థులు సంబర పడడం - నివారించాలంటే ఈ ఎన్నికలో నిలబడడం ఒక్కటే మార్గమని భావించి నట్లున్నా రాయన. పైపెచ్చు కాంగ్రెస్‌లో తనకిక ఎప్పటికీ ఏ అవకాశమూ లభించదన్న నిర్వేదమూ ఆవహించి నట్లుంది. తన చేత రాజకీయ అరంగేట్రం చేయించిన జనార్దన రెడ్డితో పెంచుకున్న విరోధ భావం రాజమోహన రెడ్డి రాజకీయ భవిష్యత్‌కు శాశ్వతంగా సీలు వేసేసింది. 1991 పార్లమెంట్ ఎన్నికలో, ఆ తర్వాత 1995 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నిజం రుజువైంది; అప్పుడూ టిక్కెట్టు తన పేరు కనీస పరిశీలనకు కూడా నోచుకోలేదు. ఇంకెంత కాలం వేచి వుండినా, కాంగ్రెస్‌లో తన గతి - దుర్గతేనన్న భావన బలపడడంతో రాజమోహన్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకు న్నట్లున్నారు.

నిజానికి ఆరేడు నెలల నుంచి ఆయన చంద్రబాబుతో చెలిమి నెరపుతూనే వున్నాడు. కానీ ధైర్యం చిక్కలేదు; ఎవరి ప్రోద్బలమో, ఏ భావావేశ ప్రేరణో తెలియదు కాని, 'సాహసం చేయరా డింభకా, నీకు విజయము సిద్ధించునులే' అని తనకు తాను ధైర్యం చెప్పుకొని రంగంలోకి వచ్చేశాడు.


ఎమ్మెల్యేగా, ఎంపీగా రాజ మోహన రెడ్డికి ఒక్కటే జనంలో పరిచయం వుంది; మంచి పేరు వుంది; అనుచర వర్గం దండిగా వున్నారు; మాగుంట కుటుంబంతో ఢీకొన గల్గిన ధనబలం కల్గిన వాడు కూడా! అన్ని కోణాలలో సమ వుజ్జీ అయిన ప్రత్యర్థి ఎదురు నిలవడం పార్వతమ్మ గారికి పెద్ద షాక్ క్రిందే లెక్క. గెలుపు ఓటముల అంచనాలు ఇప్పుడే వేయడం తొందర పాటౌతుంది కాని, రాజ మోహన రెడ్డి రంగ ప్రవేశంతో వన్ వే ట్రాఫిక్ ధోరణికి బ్రేక్ పడుతుందని మాత్రం చెప్పవచ్చు.

లక్ష్మిపార్వతి అభ్యర్థి గుత్తా వెంకట సుబ్బయ్య కూడా తీసి వేయదగిన వాడు కాదు. ఆయనకు జన బలం, ధనబలం లేక పోవచ్చు కాని, కుల బలం మాత్రం పుష్కలంగా వుంది. ఎన్నికలలో వర్గాలు, పార్టీలు కంటే కులం ప్రాధాన్యత హెచ్చుగా వుండే ఒంగోలులో వెంకట సుబ్బయ్య చాలా కీలక పాత్ర వహించ బోతారు. తెలిసి చేసినా, తెలియక చేసినా లక్ష్మిపార్వతి తీసుకున్న ఈ నిర్ణయం ఒంగోలు ఎన్నికను రసవత్తరం చేసింది.

ఇప్పుడు అభ్యర్థులు ముగ్గురూ గట్టివారు. ముక్కోణపు పోటీ తప్పదు. అయితే ప్రచారంలో మాత్రం కాంగ్రెస్ పార్వతమ్మ గారిదే పై చేయిగా వుంటుం దనడం వాస్తవం. ఆమె ప్రయోగిస్తున్న సానుభూతి నినాదం - పాశుపతాస్త్రంతో సమానమైనది. సుబ్బరామ రెడ్డి గారి దారుణ హత్యోదంతం ఆనాడు ఒంగోలు ప్రజానీకాన్నంతటినీ కలచి వేసింది. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పెదవు కోల్పోయి నంత దుఃఖ భావంతో కుమిలి పోయారు. వూర్లకు వూర్లే విలపించాయి, గ్రామాలకు గ్రామాలు శోక సముద్రా లైనాయి. అంతటి ఘోర విషాదానికి గురైన సుబ్బరామ రెడ్డి గారి సతీమణి పట్ల ఆ గ్రామాలలో, ఆ జనంలో, ఆ ఓటర్ల మానసాలలో సానుభూతి, ఆదరణ వుండడం సహజం.

రేపటి ఎన్నికల ఫలితాన్ని నిర్దేశించ బడిన ఏకైక అంశం ఈ సానుభూతే! దాన్ని సమర్థంగా, సమగ్రంగా వినియోగించుకొని, ఓట్ల రూపంలోకి మల్చుకో గల్గితే పార్వతమ్మ గారు ప్రచార సమయంలో పరుగులు పెట్టి, ప్రయాస పడవలసి వచ్చినా - బ్యాలెట్ పెట్టెలు తెరిచిన తర్వాత గెలుపు సునాయాసంగా సిద్ధిస్తుంది. ఆ చాకచక్యం ఆమెలో వున్నదా అన్నదే ప్రశ్న.

ఆమెకు వలెనే, లక్ష్మి పార్వతికి ఎన్టీఆర్ మరణపు సానుభూతి తోడు వస్తున్నది. అది స్థానికమైతే, ఇది రాష్ట్ర వ్యాపితం. తెలంగాణా, కోస్తా జిల్లాలలో పిల్ల గాలుల వలె వీస్తున్న ఎన్టీఆర్ తెలుగు దేశం అనుకూల పవనాలు ఉధృతమైతే, అందుకు ఒంగోలు మినహాయింపు అవుతుందా అన్నది ఆలోచించ వలసిన విషయం. రాజకీయ వున్మాదావస్థ జనాని ఆవహిస్తే, వ్యక్తిగత సానుభూతి పని చేయదనే వాస్తవం 1984లో ఇందిరమ్మ సానుభూతి వైఫల్యం నిరూపించింది.



నెల్లూరు మూలపేటలోని వేణుగోపాలస్వామికి జనాకర్షణ కల్పించడం కోసం ఆనం వివేకానందరెడ్డి పడే తాపత్రయం అంతింత కాదు; ఈ ఏడాది తిరునాళ్లకు లైట్లతో మ్యాజిక్‌లు చేసి, వీధుల్నీ అలంకరణలతో జిగేల్ మన్పించారు; ఆ దడబడలలో రెండు దృశ్యాలివి.

MODERN SCHOOL

SARASWATHI NAGAR - NELLORE - 524 002

A BONANZA FOR EMPLOYEES AND GUESTS IN NELLORE

EVER IN THE QUEST FOR MODERNITY & SERVICE

A VERY ACCESSIBLE SYSTEM FOR THE BEST EDUCATION

PAY VISIT AND FIND OUT FOR YOURSELF

AND RESERVE A PLACE NOW FOR YOUR CHILD IN MODERN SCHOOL



ADMISSIONS COMMENCED

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (India) Limited, Nellore